ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సైన్యం చరిత్ర సృష్టించింది



గురువారం 8 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 49 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఉగ్రవాదాన్ని సహించేది లేదు

## క్యాబినెట్ భేటీలో మోదీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 7: (అక్షరం న్యూస్)

ఉగ్రవాదాన్ని సహించేది లేదని ప్రధాని మోదీ మరోసారి నొక్కి చెప్పారు. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా ఉపేక్షించకూడదని వ్యాఖ్యానించారు. బుధవారం జరిగిన కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో మాట్లాడుతూ.. 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతం చేసిన భద్రతా దళాలపై మోదీ ప్రశంసలు గుప్పించారు. భేటీలో తొలుత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 'ఆపరేషన్ సిందూర్' జరిగిన తీరును మంత్రులకు వివరించారు. మంత్రులు బల్లపై చరుస్తూ తమ అభినందనలు తెలిపారు. ఇక ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాల జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దొభాల్‌తో మోదీ ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. మరోవైపు 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో ప్రధాని మోదీ యూరప్ పర్యటన రద్దయింది. ఈనెల మధ్యలో క్రొయేషియా, నార్వే, నెదర్లాండ్స్ దేశాల్లో మోదీ పర్యటించాల్సి ఉంది.



# విఫలదేశం పాక్

అన్ని రంగాల్లోనూ ఫెయిల్ ..
రాజకీయ అస్థిరత్వం.. సైన్యం నియంత్రణ
నిరంకుశత్వం.. హక్కుల హననం.. మతపెద్దల బహిరంగ విమర్శలు
పతనం అంచున ఆర్థిక వ్యవస్థ.. ఐఎంఎఫ్ అప్పుతో నెట్టుకొస్తున్న వైనం
పహల్గాం తర్వాత అంతర్జాతీయంగా ఒంటరి.. ఐరాసలో అవమానం

1947లో పంతంతో మన కన్నా ఒక రోజు ముందు (ఆగస్టు 14) స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది పాకిస్థాన్. కానీ, ఈ 8 దశాబ్దాల్లో ఒక విఫలదేశంగా ప్రపంచం ముందు నిలబడింది. రాజకీయ, ఆర్థిక, అంతర్గత భద్రత తదితర అంశాలతోపాటు పొరుగుదేశాలతో సంబంధాలు, అంతర్జాతీయ వ్యవహారాల్లోనూ పూర్తిగా విఫలమై బాహ్య, అంతర్గత సమస్యలు, సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. ప్రధాని షాబాజ్ షరీఫ్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం బలహీనంగా ఉంది. సాధారణంగానే పాకిస్థాన్‌లో ప్రభుత్వాలను ఆ దేశ సైన్యం నియంత్రిస్తుంది.. ఇప్పుడిది మరింత అధికంగా కనిపిస్తోంది. జైల్లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు జనంలో



# పాక్‌పై పోరాటంలో సైన్యానికి కాంగ్రెస్ మద్దతు

భద్రతా బలగాలకు సంపూర్ణ మద్దతు: ఖర్గే, రాహుల్



న్యూఢిల్లీ, మే 7: (అక్షరం న్యూస్)

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ప్రియాంక గాంధీ, జైరాం రమేష్, పార్టీ సీనియర్ నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్‌కు దీటైన సమాధానం ఇచ్చిన భారత దళాలను చూసి కాంగ్రెస్ గర్విస్తోందని ఖర్గే చెప్పారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారత విధానం స్పష్టంగా, దృఢంగా ఉందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టే చర్యలకు సీడబ్ల్యూసీ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భారత భద్రతా బలగాలకు తమ పూర్తి మద్దతు ఉందన్నారు. రక్షణ దళాలకు పూర్తి మద్దతు ఇవ్వాలని సీడబ్ల్యూసీ భేటీ నిర్ణయించినట్లు రాహుల్ తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్, మాక్ డ్రిల్ పై సీఎం రేవంత్ సమీక్ష !

రేపు సాయంత్ర సంఘీభావ ర్యాలి..
రాష్ట్రంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు..
విదేశీ పర్యాటకులకు తగిన రక్షణ
కేంద్ర నిఘా బృందాలతో రాష్ట్ర నిఘా బృందాలు సమన్వయం..

ఆపరేషన్ సిందూర్, హైదరాబాద్‌లో మాక్ డ్రిల్ నిర్వహించిన నేపథ్యంలో పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి మరోసారి సమీక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన మాక్ డ్రిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# కర్రెగుట్టలో భారీ ఎన్ కౌంటర్

22 మంది నక్సలైట్లు హతం



# ఆపరేషన్ సిందూర్, మాక్ డ్రిల్ పై సీఎం రేవంత్ సమీక్ష !

అలాగే భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం (8వ తేదీ) సాయంత్రం 6 గంటలకు సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు నిర్వహించే ర్యాలీ, అందుకు తీసుకోవలసిన చర్యలపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం అధికారులతో చర్చించారు. ర్యాలీలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని భారత సైనిక బలగాలకు సంఘీభావంగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. “తీవ్రవాద వ్యతిరేక పోరాటాలకు సంఘీభావ ప్రకటన” గా ఈ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు.

అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలి..

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపైన ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం.

వైద్యం, పౌరసరఫరాలు, విద్యుత్ వంటి అత్యవసర సేవల విభాగాలన్నీ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. రక్షణ రంగంలో వ్యూహాత్మకమైన హైదరాబాద్‌లో అవసరమైన అన్ని చోట్ల గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు.

ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ కార్యాలయాలు, రక్షణ రంగానికి చెందిన సంస్థలు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని తెలిపారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సందర్భంగా పీస్ కమిటీలతో సమావేశం కావాలని చెప్పారు. పాత నేరస్తులు, ఇతర నేర చరిత్ర కలిగిన వారిపట్ల పోలీసులు అప్రమత్తంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
తెలంగాణకు వచ్చిన విదేశీ పర్యాటకులకు తగిన రక్షణ కల్పించాలని%ౌ% కేంద్ర నిఘా బృందాలతో రాష్ట్ర నిఘా బృందాలు సమన్వయం చేసుకుని పనిచేయాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ కేంద్రంగా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకుని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడంతో పాటు నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు.

## సైన్యం చరిత్ర సృష్టించింది

న్యూఢిల్లీ, మే 7: ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం చరిత్ర సృష్టించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చెప్పారు. ఉగ్రవాదానికి దీటైన జవాబిచ్చే హక్కును భారత్ ఉపయోగించుకుందన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఓ సమావేశంలో ఆయన ప్రసంగించారు. పౌరులకు ఇబ్బం ది కలగకుండా, ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా కచ్చితత్వంతో ఆపరేషన్ నిర్వహించినట్లు రాజ్‌నాథ్ చెప్పారు. పహల్గాంలో అమాయక పౌరులను పొట్టనపెట్టుకున్న వారినే ఆపరేషన్ సిందూర్ ద్వారా మట్టుబెట్టామన్నారు. ఇది భారత సైనికుల సత్తాను ప్రపంచానికి చాటిందన్నారు.

## నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడకుండా జాగ్రత్త పడాలి

### అధికారులతో రేవంత్, భట్టి సమీక్ష



హైదరాబాద్, మే 7 : పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు ఏర్పడిన ఈ తరుణంలో రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడకుండా జాగ్రత్త తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా మాక్ డ్రిల్ అనంతర పరిస్థితులపై వారిద్దరూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, హైదరాబాద్ పరిధిలో ఉన్న ఆర్మీ, నేవీ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని, హైదరాబాద్ నగరంలోని విదేశీ రాయబార కార్యాలయాల వద్ద పటిష్ఠ భద్రత కల్పించాలని నిర్దేశించారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన విదేశీ పర్యాటకులకు తగిన రక్షణ కల్పించాలని, కేంద్ర నిఘా బృందాలతో రాష్ట్ర బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ కేంద్రంగా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలని నిర్దేశించారు. ‘ఆపరేషన్ సిందూర్’ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భయపడొద్దని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే పోలీసు విభాగానికి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# విఫలదేశం పాక్

మద్దతు పెరుగుతోంది. ఆయన పార్టీ (పీటీఐ) నేతృత్వంలో భారీ ఎత్తున ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరుగుతున్నాయి. దేశంలో కరడుగట్టిన నియంతృత్వం నెలకొందని, ప్రశ్నించే జర్నలిస్టులను, పౌరులను, ఇస్లామిక్ మత గురువులను కిడ్నాప్ చేసి హత్య చేస్తున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. ఇస్లామాబాద్‌లోని ప్రఖ్యాత లాల్‌మసీదు ఇమాం అబ్దుల్ అజీజ్ ఘాజీ.. ఇటీవలి శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. భారత్‌తో యుద్ధానికి సై అంటున్న నేతలు.. తమ స్వప్రయోజనాల కోసమే ఆ పని చేస్తున్నారని, అది ఇస్లామిక్ యుద్ధం కాదని పేర్కొన్నారు. మరోవైపు, పాకిస్థాన్ ఆర్థికరంగం కుప్పకూలటానికి సిద్ధంగా ఉంది. పాక్ రూపాయి దారుణంగా పతనమైంది. ఒక అమెరికా డాలర్‌కు 281 పాక్ రూపాయలు. ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) నుంచి పాకిస్థాన్ రుణం తీసుకుంటోంది. ఇప్పటికి రికార్డు స్థాయిలో 25 సార్లు అప్పు తీసుకుంది.

బలూచిస్థాన్ స్వాతంత్ర్యోద్యమం

విస్తీర్ణం పరంగా పాకిస్థాన్‌లో అతిపెద్ద రాష్ట్రం బలూచిస్థాన్. అక్కడి ప్రాంతాల్లో అపారమైన సహజ వనరులున్నాయి. కానీ, తలసరి ఆదాయం ప్రకారం బలూచిస్థాన్ పాక్‌లో అత్యంత వెనుకబడిన రాష్ట్రం. ఈ నేపథ్యంలోనే ఆ రాష్ట్రంలో 70 ఏళ్లుగా స్వాతంత్ర్యోద్యమం నడుస్తోంది. తమ వద్ద ఉన్న సహజ వనరులను పాక్ ప్రభుత్వం వాడుకుంటున్నప్పటికీ.. తమకు ఎటువంటి లబ్ధి చేకూరటం లేదని, తమను దోపిడీ చేస్తోందని.. పాక్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించటమే ఏకైక మార్గమని బలూచ్ ప్రజలు భావిస్తున్నారు. బలూచ్ లిబరేషన్ ఆర్మీ, బలూచ్ లిబరేషన్ ఫ్రంట్, మాజి ద్ బ్రిగేడ్ వంటి సంస్థలు పాక్ సైన్యంతోపాటు ఇతరత్రా లక్ష్యాల మీద తరచూ దాడులు జరుపుతున్నాయి. ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోనూ పరిస్థితులు శాంతియుతంగా లేవు. ఆ రాష్ట్రంలోని వజీరిస్థాన్ తదితర ప్రాంతాల్లో తెహ్రీక్ తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతోంది. అనేక గ్రామాలను ఆక్రమించింది.

పొరుగు దేశాలతోనూ పోట్లాటలే

సొంత గడ్డపై తాలిబన్లను పెంచి పోషించిన పాక్.. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ల రాజ్యం వచ్చిన తర్వాత ఆ దేశంతో సంబంధాలు మెరుగుపడతాయని భావించింది. కానీ, దానికి విరుద్ధంగా ఇప్పుడు పాక్ తాలిబన్లు ఏకుమేకయ్యారు. అటు అఫ్ఘాన్‌తోనూ సంబంధాలు క్షీణించాయి. మరో పొరుగుదేశం ఇరాన్‌తోనూ పాకిస్థాన్‌కు స్నేహం లేదు. ఇరాన్‌లోనూ బలూచిస్థాన్ పేరుతో ఓ రాష్ట్రం ఉంది. అక్కడి బలూచ్ మిలిటెంట్లు పోలీసుల మీద దాడి చేసి 11 మందిని చంపటంతో.. పాక్‌లోని బలూచిస్థాన్ మీద ఇరాన్ గత ఏడాది జనవరిలో క్షిపణి, డ్రోన్ దాడులు జరిపింది. దీనికి ప్రతిగా పాక్.. ఇరాన్‌లోని బలూచిస్థాన్‌లో మిలిటెంట్ల స్థావరాల మీద వైమానిక దాడి జరిపింది. తాజాగా, పహల్గాం ఉగ్రదాడి అనంతరం అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఒంటరైంది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలోనే పాక్ ప్రతినిధి.. సభ్యదేశాల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. ఈ విధంగా పాకిస్థాన్ ఓ విఫలదేశంగా తయారైంది.

# కర్రెగుట్టలో భారీ ఎన్ కౌంటర్

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో ఈ ఉదయం భద్రతా బలగాలు , మావోయిస్టుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులు మరణించినట్లు అధికార వర్గాలు ప్రాథమికంగా వెల్లడించాయి. ప్రస్తుతం ఘటనా స్థలంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని సమాచారం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సమీపంలోని అటవీ ప్రాంతమైన కర్రెగుట్టలను లక్ష్యంగా చేసుకుని భద్రతా బలగాలు ఈ భారీ ఆపరేషన్‌ను చేపట్టాయి. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), కోబ్రా, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్), బస్తర్ ఫైటర్స్, ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) కు చెందిన బలగాలు సంయుక్తంగా ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి.

ఈ కీలక ఆపరేషన్‌ను అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీ) వివేకానంద సిన్హా స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది.

సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందరరాజ్ లు ఎప్పటికప్పుడు ఆపరేషన్ పురోగతిని సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలోని బలగాలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో బలగాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

# 54 ఏళ్ల తర్వాత సిటీలో మాక్ డ్రిల్: సీపీ ఆనంద్

పాకిస్థాన్ తో యుద్ధం నేపథ్యంలో ప్రజల్లో అప్రమత్తత పెంచడానికి హైదరాబాద్ నగరంలో మాక్ డ్రిల్ నిర్వహించామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ చెప్పారు. 54 సంవత్సరాల తర్వాత జరిగిన మాక్ డ్రిల్ ఇదని ఆయన పేర్కొన్నారు. మాక్ డ్రిల్ లో.. తమ తమ లోపాలను సమీక్షించుకుని అప్రమత్తత మెరుగు పర్చేలా చేశామని తెలిపారు. యుద్ధానికి సంబంధించి లేదా ఇతర ఏ విషయాలకు సంబంధించైనా తప్పుడు వార్తలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు.
ఇవాళ మధ్యాహ్నం హైదరాబాద్ నగరంలో మాక్ డ్రిల్ నిర్వహించన అనంతరం సీపీ సీవీ అనంద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఇందులో ఆయన ఏం చెప్పారంటే.. “నాలుగు గంటలకు కమాండ్ కంట్రోల్స్ సెంటర్ నుండి అలెర్ట్ ఇచ్చాం. రెండు నిమిషాల పాటు పోలీస్, ఫైర్ వాహనాలు, ఇండస్ట్రియల్ సైరన్లు మోగాయి. నాలుగు ప్రాంతాల్లో మిస్సైల్ అటాక్ జరిగినట్టు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి సందేశం ఇచ్చాం. అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు ఈ మాక్ డ్రిల్ లో పాల్గొన్నారు. నాలుగు ప్రాంతాల్లో పోలీసులు, మెడికల్, ఫైర్ డిజాస్టర్ రెవిన్యూ ఇతర విభాగాల అధికారులు అందుబాటులో ఉన్నారు. మిస్సైల్ అటాక్ జరిగిన ప్రాంతాలకు తరలి వెళ్లడం.. మంటలు అంటుకుంటే ఆర్పడం వంటి అంశాలను డ్రిల్ లో చూపించాం. అంబులెన్స్ లు రావడానికి వెళ్లడానికి ట్రాఫిక్ క్లియరెన్స్ ఇచ్చాం. ఈ మాక్ డ్రిల్ లో లా అండ్ ఆర్డర్ పోలీసులు క్రౌడ్ కంట్రోల్ చేశారు. మాక్ డ్రిల్ లో భాగంగా గాయపడిన క్షతగాత్రులకు వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు.” అని ఆనంద్ వెల్లడించారు. ఇలా ఉండగా, అటు నగరంతో పాటు, ఏపీలోని కీలక నగరమైన విశాఖలోనూ నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు.




## పాకిస్తాన్‌పై ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలి: అసదుద్దీన్




హైదరాబాద్: పాకిస్తాన్‌పై భారత బలగాలు దాడులు చేశాయి. ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు దాడులు జరిపారు. ఆపరేషన్ సింధూర్‌ను పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ (%ూయిఖునబుుఎఅఅ రాఖుఅంఅ%) కూడా ఆపరేషన్ సింధూర్‌కు సపోర్టు చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు తెలిపార
పాకిస్థాన్‌లోని ఉగ్రవాద లక్ష్యాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని తెలిపారు. జై హింద్.. ఆపరేషన్ సింధూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారుకాగా.. భారత పర్యాటకులపై ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రమూకలు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో 26 మంది భారత పర్యాటకులు చనిపోయారు. ఈదాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ఖండించాయి. ఈ క్రమంలో భారతదేశానికి పలు దేశాలు మద్దతు ఇచ్చాయి. పాకిస్తాన్ ఉగ్రవాదులు తమపై చేసిన దాడులకు గట్టిగా సమాధానం చెబుతామని భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ దేశాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు దాడులు చేశాయి. ఈదాడుల్లో 50కు పైగా ఉగ్రవాదులు మృతిచెందగా… పలువురికి తీవ్రగాయాలైనట్లు తెలుస్తోంది.

## ఉగ్రవాదుల అంత్యక్రియల్లో టాప్ టెర్రరిస్ట్‌తో పాక్ సైన్యం

ఇంత జరుగుతున్నా.. పాక్ బుద్ధి మారడంలేదు. వారిలో రియలైజేషనే లేదు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నారని భారత్ మొత్తుకుంటున్నా.. మాదీ ఉగ్ర బాధిత దేశమే అంటూ బుకాయిస్తోంది పాకిస్తాన్. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ముష్కరులను అంతమొందించింది భారత్. ఆ ముష్కరుల మృతదేహాలకు పాకిస్తాన్ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు చేయడం తొలి తప్పిదం. ఆ అంత్యక్రియల్లో ప్రధానంగా కనిపిస్తున్న వ్యక్తి ఎవరో ప్రపంచం అంతటికీ తెలుసు. లష్కరే తోయిబా టాప్ కమాండర్ హాఫీజ్ అబ్దుల్ రౌఫ్. అవును ఉగ్రవాదులు, పాక్ సైనికులు కలిసే ఈ అంత్యక్రియలు చేస్తున్నారంటే.. ఆ దేశంలో నరనరాన ముష్కర రక్తం పారుతోందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాకిస్తాన్ ఆర్మీ టెర్రరిస్టును పెంచి పోషిస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

భారత్ ఆపరేషన్ సిందూర్‌పై మసూద్ అజ్హార్ తీవ్ర ఆక్రోశం

%-% ఆపరేషన్ సిందూర్‌తో నామరూపాల్లేకుండా పోయింది జైషే మహ్మద్. భారత్ రివెంజ్ ఎటాక్‌లో మసూద్ అజ్హార్ కుటుంబంలో మొత్తం హతమయ్యింది. ఈ దాడిలో మసూద్ అజ్హార్ సోదరి, మౌలానా కషాఫ్ కుటుంబంతో కలిపి మొత్తం 14 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ దాడిలో తాను చనిపోతే బాగుండని ఏడుపు లంకించుకున్నాడు మసూర్ అజ్హార్. అయితే చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు%ౌ% మోదీపై విషం కక్కుతూ ఓ లేఖ కూడా విడుదల చేశాడు. ప్రధాని మోదీ అన్ని నియమాలూ ఉల్లంఘించారంటూ ఆక్రోశం వెల్లగక్కారు. భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటాం%ౌ% ఇకపై జాలి చూపను అంటూ మసూద్ బీరాలు పోయాడు.

%-% అయితే మసూర్ అజ్హార్ ఇప్పుడెక్కడున్నాడు%ౌ%? ఎప్పుడూ హై సెక్యూరిటీ కల్పించే పాకిస్థాన్ ప్రభుత్వమే అతనికి సెక్యూరిటీ కల్పించిందా%ౌ%? లేక మరెక్కడైనా దాక్కున్నాడా అన్నది తెలియాల్సింది ఉంది. ఇటు మసూర్ అజ్హార్‌పై భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవణే సంచలన పోస్ట్ చేయడం హాట్‌టాపిక్‌గా మారింది. పిక్చర్ అబీ బాకీ హై%ౌ% సినిమా అప్పుడే అయిపోలేదంటూ ఆయన చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. మనోజ్ ముకుంద్ కామెంట్స్ వెనుక అంతరార్థం ఏంటన్న చర్చ నడుస్తోంది.



## శత్రు మూకలను మట్టుబెట్టిన సోఫియా ఖురేషి ఎవరో తెలుసా..?

పహల్గాం ఉగ్ర దాడికి బదులుగా భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తైంది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (%ూాఖ%) లోని ఉగ్ర శిబిరాలపై భారత సైన్యం మెరుపు దాడులకు దిగింది. 9స్థానాల్లో 9షార్ట్స్ తో ఉగ్రమూకను మట్టుబెట్టింది. భారత సైన్యం చేతిలో సుమారు 30 మందిని హతమయ్యారు. ఆపరేషన్ సింధూర్ అనంతరం భారత సైన్యం మీడియా సమావేశం ద్వారా వివరాలను వెల్లడించింది. భారత సైన్యంలో ఉన్నత స్థాయి మహిళా అధికారులు కల్నల్ సోఫియా ఖురేషీ (ఇండియన్ ఆర్మీ), వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ (ఎయిర్ ఫోర్స్) కలిసి మాట్లాడారు. అయితే, ఈ ఆపరేషన్ లో పాల్గొన్న కల్నల్ సోఫియా ఖురేషీ ఎవరో తెలుసా..?సోఫియా ఖురేషి ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను నాశనం చేసిన మన వీర సైనికులు మరోసారి దేశం గర్వపడేలా చేశారు. ఈ ఆపరేషన్ సింధూర్‌లో ముస్లిం మహిళా సైనికాధికారి సోఫియా ఖురేషి కూడా పాల్గొన్నారు.సోఫియా ఖురేషి ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను నాశనం చేసిన మన వీర సైనికులు మరోసారి దేశం గర్వపడేలా చేశారు. ఈ ఆపరేషన్ సింధూర్‌లో ముస్లిం మహిళా సైనికాధికారి సోఫియా ఖురేషి కూడా పాల్గొన్నారుకల్నల్ సోఫియా ఖురేషి విలేకరుల సమావేశంలో వైమానిక దాడి గురించి సమాచారం ఇచ్చారు. ఆపరేషన్ సింధూర్ గురించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఖురేషి విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా మాట్లాడుతూ, “అమాయక పర్యాటకులు, వారి కుటుంబాలకు న్యాయం చేయడానికి ఆపరేషన్ సింధూర్ ప్రారంభించినట్టుగా వెల్లడించారు. కల్నల్ సోఫియా ఖురేషి విలేకరుల సమావేశంలో వైమానిక దాడి గురించి సమాచారం ఇచ్చారు. ఆపరేషన్ సింధూర్ గురించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఖురేషి విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా మాట్లాడుతూ, “అమాయక పర్యాటకులు, వారి కుటుంబాలకు న్యాయం చేయడానికి ఆపరేషన్ సింధూర్ ప్రారంభించినట్టుగా వెల్లడించారు.

# రోడ్డెక్కిన అన్నదాతలు.. ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం..





## తాసిల్దార్ హామీతో రాస్తారోకో విరమించిన తెలంగాణ రైతు సంఘం నాయకులు ..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 7/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో గత రాత్రి అకాల వర్షం ఈ దురుగాలతో కూడిన అకాల వర్షం అపార నష్టాన్ని మిగిల్చింది, మండలంలో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం, తడిసి ముద్దయింది, ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షార్పనం కావడంతో రైతులు బోరుమన్నారు, ప్రభుత్వం తమ ధాన్యాన్ని ఖరీదు చేయాలని, కిన్ని సంచులు, ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తల్లాడ మండల కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహించారు, రాష్ట్రీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి,
ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం
జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో జరుగుతున్న నిర్లక్ష్యం వల్లనే తమ పంట నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని , గిన్ని సంచులు, పరదాలు, సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు, గత నెల రోజులుగా రైతులు రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబోసుకొని నానా తంటాలు పడుతుంటే ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రతి గింజ కొంటాం, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ, ఆచరణకు నోచుకోని మాటలు చెబుతూ రైతులను మోసగిస్తున్నారు అని ఆరోపించారు, ధాన్యం మార్కెట్ కి తెచ్చి 15 నుండి 20 రోజులు గడుస్తున్నా రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు అధికారుల్లో జవాబుదారితనం లేదని, రాజకీయ పలుకుబడి ఉంటేనే కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, తేమ పేరుతో ఐదు నుంచి పది కిలోల వరకు తరుగు తీయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు, తేమచేత ఉన్న గన్ని సంచులు సకాలంలో ఇవ్వకుండా, కంట వేసిన బస్తాల లారీల్లో పంపకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు, ఇప్పటికైనా వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని లేని పక్షంలో రహదారులను దిగ్బందించి, ఉంటా వార్పు కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు, సుమారు 45 నిమిషాలు ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు, తాసిల్దార్ సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని, 20వేల గన్ని సంచులు, నాలుగు లారీలు బుధవారమే పంపిస్తామని, మూడు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, దీంతో రాస్తారోకోను రైతులు విరమించారు, ఈ కార్యక్రమంలో, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, పులి కృష్ణయ్య, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, కట్ట దర్గయ్య, ఏలూరు చలపతి రెడ్డి, ఐలూరి సత్యనారాయణ రెడ్డి, వర కిషోర్ రెడ్డి, జంగం కృష్ణారెడ్డి, అనుముల కృష్ణయ్య, కోలేటి ప్రసాద్, పగడాల కృష్ణారెడ్డి, కర్నాటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మం ఆరాధన మహోత్సవం



చొప్పదండి /కరీంనగర్,మే 07 (అక్షరం న్యూస్)
శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గురు పూజ ఆరాధన మహోత్సవాన్ని పట్టణంలోని అభయాంజనేయ వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అనేక మంది పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్నదానం చేశారు.

## ఆపరేషన్ సింధూర్ సాహసోపేత నిర్ణయం

### –బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ



చొప్పదండి/ కరీంనగర్,మే 07 (అక్షరం న్యూస్)
పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో 9 ఉగ్రవాద స్థావరాల పై దాడి చేసి 30 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టడం సాహసోపేత నిర్ణయం అని, పాకిస్తాన్ ఉగ్రవాదులపై మొదలు పెట్టిన యుద్ధం విజయవంతం కావాలని భారత దేశ సైనికులకు ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం కలగకూడదని దేశ ప్రజలందరూ కోరుకోవాలని ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. పహల్గాం దాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకొని కాల్చి చంపి ఎందరో మహిళల నుదుటి సిందూరం తుడిచేసిన కారణంగానే ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారని ఇది కేవలం ఆరంభం మాత్రమే అని ఇలాంటి చర్యలకు పాల్పడితే మోడీ ప్రభుత్వం దేనికైనా వెనకాడబోదని అన్నారు. ఈ ఆపరేషన్ విజయవంతం అవ్వడానికి భారతప్రభుత్వం ఏ పిలుపునిచ్చిన భారత సైన్యానికి మరింత బలాన్ని చేకూర్చే విధంగా దేశ ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు.

# దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..


## బిజెపి పార్టీ జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో బిజెపిలో పలువురు చేరిక..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7 /తల్లాడ (అక్షరంన్యూస్)
వైరాలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా ప్రధాని మోదీకి త్రివిధ దళాల సైనికులకు వందనం అభివందనం అభినందనాలు సమర్పించే కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రథమంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలుపుతూ దేశ సైనికులకు ఈ ఆపరేషన్ విజయవంతనికి కృషిచేసిన త్రివిధ దళాధిపతులకు ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. పెహగములో నరమేదంసృష్టించిన ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పారని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్లోని ఉగ్రస్తావరాలపై రాత్రి మిస్సైలతో దాడి చేసి ఉగ్రముఖలను మట్టు పెట్టించిన ఘనుడు మోడీయే అని కొనియాడారు. ప్రపంచ దేశాలు యావత్తు ఈ ఉగ్రదాడిని ఖండిస్తూ మనకు మద్దతు తెలియజేయడం ఎంతో గొప్ప అని ఆ సాధన ప్రధాని నరేంద్ర మోడీ చేశారని తెలిపారు. విజయవంతంగా మెరుపు దాడి చేశారని ఈ దాడికి పాకిస్తాన్ కాకా వికలమైందని తెలిపారు. ఉగ్రవాదం పూర్తిగా అంతమయ్యే వరకు ఈ దాడులు కొనసాగిస్తామని పాకిస్తాన్ హెచ్చరించారు. ఈ సమయములో దేశములో ఉన్న ప్రతి పౌరుడు ప్రధాని మోదీకి మద్దతు తెలిపి మనమంతా ఏకతాటిపై నడిచి దేశభక్తిని చూపించాలని భరతమాతకు జేజేలు పలకాలని మనమందరం భరతమాత బిడ్డలం భారతీయులమని వారు తెలిపారు.
ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో తల్లాడ మండలం నుండి పలువురు కి సుధాకర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొత్త సత్యనారాయణ రెడ్డి తల్లపురెడ్డి పెద్ద బసివి రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నెఉదయ్ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, నాయకులు గుమ్మా రామకృష్ణ భాస్కర్నే వీరంరాజు మందడపు సుబ్బారావు దొడ్డ అరుణ మంద సరస్వతి మట్ట ప్రసాద్ ఆపతి వెంకట రామారావు చలానాగులు గాథ కృష్ణారావు పెరిక కిరణ్ గౌడ్ సమ్మెట రాంబాబు వేముల వెంకటనారాయణ చల్లా నరేష్ తమ్మిశెట్టి కృష్ణ శాసనాల సాయిరాం అనిల్ కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ ఆధార్ ఆధ్వర్యంలో చిరు దాన్యాల ప్రాముఖ్యతపై అవగాహనా



చొప్పదండి /కరీంనగర్,మే 07 (అక్షరం న్యూస్)
చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో జీవన్ ఆధార్ సొసైటీ వారి ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహంచారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ ఎం పి పి శ్రీ చిలుక రవీందర్ హాజరై వారు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, కొర్రలు,మినుములు, ఉలవలు, పెసలు, జొన్నలు మొదలగు తృణధాన్యాలను మనమే మన ఇంటిపెరట్లో సాగుచేసుకోవాలి. మన చేళ్ళలో పండించుకున్న చిరుధాన్యాలను మనం అనేక రకాలుగా వండుకొని తినడం వలన మన శరీరానికి శక్తితోపాటు రోగనిరోదక శక్తిని పెంపొందిస్తాయని,రోజులో ఒకపూట చిరుధాన్యాలకు సంబందించిన ఆహార పదార్థాలను తినడం అలవాటు చేసుకుంటే తరచూ పెద్దపెద్ద జబ్బులు రాకుండా ఆరోగ్యంగా వుంటామని తెలియజేసారు. జీవన్ ఆధార్ సొసైటీ ప్రతినిధి సాకూర్బాయి మాట్లాడుతూ మనం నిత్యం తినే ఆహారం వలనే మనకు వివిద రకాల జబ్బులు వస్తున్నాయని, వాటినుండి మనల్ని మనం రక్షించుకోవడం కోసం నేటి నుండి ఒకపూట చిరుధాన్యాల ఆహారాన్ని తీసుకొని మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాదిహామి ఫీల్డ్ అసిస్టెంట్ అంజలీ దేవి, జాతీయ ఉపాదిహామి సిబ్బంది, గ్రామ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి ఆటోమేటెడ్ మల్టీ-మోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏఎంబిఐఎస్ ) శిక్షణ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)
ఆటోమేటెడ్ మల్టీ–మోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏఎంబిఐఎస్ )
అనేది నేరం జరిగిన ప్రదేశాల నుండి నేరస్థుల వేలిముద్రలు, అరచేతి ముద్రలు మరియు ఐరిస్ స్కాన్ డేటా ఆధారంగా నేరాలను గుర్తించడానికి ఒక అధునాతన నేర గుర్తింపు వ్యవస్థ అని క్లూస్ టిమ్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందికి ఏఎంబిఐఎస్ యొక్క సాంకేతికత పరిజ్ఞానాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకునేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఫింగర్–ఇంప్రెషన్ మరియు పామ్–ప్రింట్ ముద్రలను ఉపయోగించి నేరస్థులను గుర్తించడానికి తెలంగాణ పోలీసులు ఏఎఫ్ ఐఎస్ (ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్) ను ఉపయోగిస్తున్నారు. కొత్త క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) యాక్ట్, 2022 అమలులో భాగంగా, తెలంగాణ పోలీసులు తన సాంకేతికతను ఆటోమేటెడ్ మల్టిమోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (అంబిస్) కు అప్గ్రేడ్ చేశారని తెలిపారు. బయోమెట్రిక్ డేటా సేకరణ యొక్క పరిధిని విస్తరించి, ఇందులో ఐరిస్, ముఖం, పాద ముద్రలు, భౌతిక కొలతల నిల్వ (ఎత్తు మరియు బరువు), సంతకాలు మరియు చేతివ్రాతలు గుర్తించటం జరుగుతుంది.పోలీసు పెట్రోలింగ్ బృందం మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ఉపయోగించడం ద్వారా అనుమానితుడికి నేర చరిత్రలు ఉన్నాయా లేదా అనేది అక్కడికక్కడే నిర్ధారించగలదని తెలిపారు. నేరం జరిగిన ప్రదేశంలో వేలిముద్రల ఆధారంగా నేరాన్ని గుర్తించడంతో పాటు, ఈ విధానం 100% ఖచ్చితత్వంతో నేరస్థులను గుర్తించడంలో సహాయపడుతుందని తెలిపారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**నేడు జరిగే డిప్యూటి సీఎం, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి..**
**ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద ఏర్పాట్లను తనిఖీ జిల్లా కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)
నేడు (మే –8) న నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన ఏర్పాట్లను ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ఆసుపత్రిని కలియతిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులు, వారి బంధువులతో మాట్లాడారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మే 8న జిల్లాలో వైద్యారోగ్యశాఖ సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్గి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన, పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని, తర్వాత ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని, వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ వివరించారు. మంత్రుల సమీక్ష నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, సంబందించిన పూర్తి వివరాలతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, స్టాఫ్, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసుకోని వివరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అన్నమాచార్య కీర్తనల పోటీలో తృతీయ బహుమతి పొందిన వడ్లూరి సుధాకర్

చొప్పదండి/ కరీంనగర్, మే 07 (అక్షరం న్యూస్)

రాష్ట్రస్థాయి అన్నమాచార్య కీర్తనల పోటీలు లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

సూపర్ సీనియర్స్ విభాగంలో కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన వడ్లూరి సుధాకర్ తృతీయ బహుమతి గెలుచుకున్నారు. కరీంనగర్ కు చెందిన స్వరమాధురి అధ్యక్షులు కేబి శర్మ చేతుల మీదుగా బహుమతి తీసుకున్నారు.

చొప్పదండి పట్టణానికి చెందిన వడ్లూరి సుధాకర్ కీ బహుమతి రావటం పట్ల ఆయన స్నేహితులు, శ్రేయోభిలాషులు సుధాకర్ ని అభినందించారు.



# విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట నిర్వహించాలి...

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ జిల్లా కలెక్టరేట్ లో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ ప్రభుత్వ పాఠశాలలపై సమీక్షించిన అదనపు కలెక్టర్..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)

విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.

బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లోని ప్రభుత్వ పాఠశాలలపై సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూలి ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఉపాధ్యాయులను మండలంలో ఎప్పటికప్పుడు అడ్జస్ట్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

పాఠశాలల్లో చేపట్టవలసిన పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని హెడ్ మాస్టర్ లకు సూచించారు.

బడి బాట కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఏ పాఠశాలలో చదువుతున్నారు, మన పాఠశాలలకు వచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన విజయాలు, సౌకర్యాలపై విస్తృతంగా ప్రచారం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అన్నారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టి పాఠశాలలకు వస్తాయని, వీటి నాణ్యతను ముందుగా పరిశీలించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మే 15 నాటికి విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్ డేట్ చేయాలని, ఈ ప్రక్రియ ను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సమస్యలు, అదనపు తరగతి గదులు అవసరాలు ఉన్న పాఠశాల వివరాల ప్రతిపాదనలు అందించాలని అన్నారు.





ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, సిఎంఓ వై. రాజశేఖర్, ఏఎంఓ కే. రవి కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్ రామకృష్ణ, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ హెడ్మాస్టర్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీలు, ఏ.పి.ఎం లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)

నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లి గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మంచినీరు అందించడంలో అధికారులు, ఎమ్మెల్యే విఫలం.

**వారం రోజులుగా కిన్నెరసాని మంచినీరు రాక ప్రజల అవస్థలు.**
**పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు.**

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 7 / అక్షరం న్యూస్ –

:కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడంలో స్థానిక శాసనసభ్యులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గత వారం రోజులుగా కిన్నెరసాని మంచినీరు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా పాలకులకు పట్టింపు లేదని అధికారులు సమస్య పరిష్కరించాలనే ఆలోచన చేయకపోవడం చాలా దౌర్భాగ్యం అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, మంచి నీటి సమస్యను పరిష్కరిస్తామని గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని, నెల, రెండు నెలలకు ఒకసారి రోజుల తరబడి కిన్నెరసాని మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేకపోవడం చాలా దౌర్భాగ్యకరమన్నారు. పట్టణంలో సరఫరా అవుతున్న కిన్నెరసాని మంచినీరుతో పాటు సింగరేణి సంస్థ ద్వారా బస్తీల్లో వీధి కుళాయిలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి స్వచ్ఛమైన మంచినీటిని నిర్దిష్ట సమయంలో ప్రతీ రోజు అందించాలని డిమాండ్ చేశారు.

# ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మణి దీపాలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన పెంచేలా ప్రభుత్వ కృషి .**
**ఆడపిల్లలకు మగవారితో సమానంగా అవకాశాలు కల్పించడం మన ఇంటి నుండే ప్రారంభించాలి..**
**రఘునాధపాలెం మండలం జింకలతండా గ్రామంలో ఆడపిల్ల జన్మించిన..**
**తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)

ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మణి దీపాలని, ఆడపిల్లల సంరక్షణ భాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ, ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న లిమా పాప - మా ఇంటి మణిదీపంలి కార్యక్రమంలో భాగంగా రఘునాధపాలెం మండలం జింకలతండా గ్రామంలో బేగం కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు అందంగా ఇంటిని ఆలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. బేగం షరీఫ్ దంపతులకు 25 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు నాన్నమ్మ, తాతయ్య, అమ్మమ్మ లను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు



తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని లాలిస్తూ పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. కలెక్టర్ ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు అని, ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధి పదంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని, మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలిపారు.

ఆడబిడ్డలను గొప్ప స్థానంలో ఎదిగేందుకు, ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, అమ్మాయిలు కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ అన్నారు.

మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, రఘునాధపాలెం మండల తహసీల్దారు లూథర్ విల్సన్, ఎంపీడివో అశోక్ కుమార్, ఆర్ఐ ప్రవీణ్, ఆంగన్ వాడి టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మే 10 లోపు ఈ.డి.సి. సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)



మే 10 లోపు ఈ.డి.సి. సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రపంచ బ్యాంకు మద్దతుతో తెలంగాణ ప్రభుత్వం ఎం.ఎస్.ఎం.ఈ. పనితీరును పెంచడం, వేగవంతం చేయడం కోసం (ఆర్.ఏ.ఎం.పి ) ర్యాంప్ కార్యక్రమం క్రింద జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ వద్ద ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ సెంటర్ (ఈ.డీ.సి) లను ఏర్పాటు చేస్తుందని, ఈ.డి.సి. సెంటర్లు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల మార్కెట్ పెంపు, రుణాల సమీకరణ, అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాయని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసే ఈ.డి.సి. కేంద్రాల వద్ద ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దరఖాస్తులను ఆహ్వానిస్తుందని కలెక్టర్ తెలిపారు. మేనేజర్ కు వయో పరిమితి 32 ఏళ్ళ వయస్సు, 5 నుంచి 10 సంవత్సరాల అనుభవం, అసిస్టెంట్ మేనేజర్ కు 27 ఏళ్ళ వయస్సు, 3 నుంచి 5 ఏళ్ళ అనుభవం ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్, కామర్స్ లేదా ఇంజనీరింగ్ బ్యాక్ గ్రౌండ్ తో పూర్తి చేసుకున్న అభ్యర్థులు మే 10 లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాల కోసం %ఋఋ.అఱఎంఎవ.ర్శీజ.ఱఅ% అనే వెబ్ సైట్ లేదా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, పరిశ్రమల శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ పై భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలియజేసిన కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 7 / అక్షరం న్యూస్ –

: పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం "ఆపరేషన్ సిందూర్" పేరిట మెరుపుదాడులు జరపడం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈ సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించినట్లు రక్షణ శాఖ ప్రకటించింది.ఈ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు మరియు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ భారత సైన్యం కు అభినందనలు తెలిపారు. "పహల్గాం దాడికి ఇదే సరైన ప్రతికారం. మన సైన్యం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం గర్వకారణం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాకిస్తాన్లోని ఉగ్ర శిబిరాలు, మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించాలి" అని వారు పేర్కొన్నారు.తమ అభిప్రాయాన్ని "జై హింద్!" అంటూ ముగించిన ఈ నేతలు, దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్న సైనికుల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేశారు.



# ఆన్ లైన్ బెట్టింగుల పేరుతో అత్యాశకు పోయి ఊబిలో చిక్కుకోవద్దు

**సులభంగా లోన్లు ఇస్తున్నారని ఆశపడి**
**ఆన్ లైన్ లోన్ యాప్ ల వలలో పడొద్దు**
**ఈజీ మనీకి అలవాటు పడి ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్,**
**లోన్ యాప్ ల వలలో చిక్కుకొని యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు**
**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం మే 07 (అక్షరం న్యూస్)

సులభంగా డబ్బు వస్తుందని ఆన్లైన్ బెట్టింగులు, గేములు, పేకాట, స్టాక్ మార్కెట్ ట్రేడింగులకు అలవాటు పడి సంపాదనంతా పోయి ఎంతోమంది అప్పుల పాలవుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకసారి కొంత మొత్తంలో డబ్బు రాగానే ఆన్ లైన్ బెట్టింగ్, రమ్మి వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారని అన్నారు. మొదట్లో కొద్దిపాటి లాభాలు రాగానే కూర్చున్న చోటే పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఎంతోమంది ఆన్ లైన్ బెట్టింగులు, గేములకు బానిసలుగా మారారని తెలిపారు. యువత మాత్రమే కాకుండా రిటైర్ అయిన ఉద్యోగులు, పెద్దవాళ్లు కూడా ఆన్ లైన్ జూదం, గేమ్స్ బారినపడి అప్పుల ఊబిలో కూరుకుపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు. ఆన్ లైన్ గేములు ముందుగానే ప్రోగ్రామింగ్ చేసి ఉంటాయనే విషయాన్ని గ్రహించలేక అనేక మంది మోసపోయి తమ డబ్బులను పోగొట్టుకుంటున్నారని తెలిపారు.

**లోన్ యాప్ లతో అప్రమత్తంగా ఉండాలి**

మనకు అవసరం ఉన్నా,లేకున్నా నిమిషాల్లోనే అప్పులు ఇస్తామంటూ వస్తున్న ఆన్ లైన్ లోన్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. సులువుగా తమ ఖాతాలోకి సొమ్ము వస్తుందని లోన్ యాప్ ల నుండి అప్పులు చేసి ఆన్ లైన్ బెట్టింగుల్లో, జూదంలో పోగొట్టుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ లోన్ యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చే కంపెనీలు, అప్పు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని తద్వారా అమాయకులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని అన్నారు. కావున తల్లీదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను నిత్యం గమనిస్తూ ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. బెట్టింగ్ యాప్ లలో లాభాలు వస్తాయన్నది భ్రమ అని గ్రహించాలన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లు వాడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని, బాధితులపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా ఆన్ లైన్ ద్వారా గానీ, నేరుగా గానీ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

# ఇండ్ల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం..

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు/వాజీడు/ వెంకటాపురం/మే 7/అక్షరం న్యూస్:-**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయడా నికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం వాజేడు, వెంకటాపురం మండలాలలో రెవిన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి, పొంగులేటి సుడిగాలి పర్యటనలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో తొలివిడత 106 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.అందులో 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు.లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు.ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు.నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని తెలిపారు. మొదటి విడతలో ఇండ్లు మంజూరు గాని అర్హులు ఎవరైనా ఉంటే ఆందోళన చెందవద్దని అన్నారు. అర్హత కలిగిన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.

# ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు




**జఫర్ గడ్, మే07,అక్షరం న్యూస్:**

ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి మాత జయంతి వేడుకలు జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘంలో కన్నుల పండువగా జరిగినవి.ప్రతి ఏటా వైశాఖ శుద్ద దశమి రోజున జరిగే ఇట్టి వేడుకలు మరిపెడ బంగ్లా వాసవి మాత పీఠం అధిపతి అనిల్ నేతృత్వంలో బుధవారం మహిళలు వాసవి మాతను కొలుస్తూ ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు.పెనుగొండ ప్రాంతానికి చెందిన కుసుమశ్రేష్ఠి,కుసుమాంబ దంపతులకు జన్మించిన వాసవాంబ పరమ శివభక్తురాలు ఈమెనే కన్యకాపరమేశ్వరిఅని వాసవిమాత అని పిలుస్తారు.పరమ శివభక్తురాలుగా ఉండాలనే కోరికతో వాసవాంబ అగ్నిగుండంలో దూకి ప్రాణ త్యాగం చేయడం జరిగింది.వాసవి మాతను పూజిస్తే కష్టాలు తొలగిపోతాయని ఆర్యవైశ్యులు భావిస్తారు.ఈ జయంతి వేడుకలలో మండలానికి చెందిన ఆర్యవైశ్యులు,మండలశాఖ,గ్రామశాఖ,అనుబంద సంఘాల నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు

## .. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మే 07 అక్షరం న్యూస్**

జిల్లాలో ఎక్కడా త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మిషన్ భగీరథ సోర్స్ గా త్రాగు నీటి సరఫరా చేయాలని, అనవసరంగా బోర్లు వేయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇతర నీటి వనరుల పై ఆధారపడాలని అన్నారు. త్రాగు నీటి కోసం పంచాయతీ వద్ద అందుబాటులో ఉన్న నిధుల అత్యవసరంగా వాడుకోవాలని అన్నారు.వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ త్రాగు నీటి ఇబ్బందులు వచ్చినా ఎంపీడీవోలు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.ద ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రీడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరాన్ని అందంగా తీర్చి దిద్దడం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెంచడం నా లక్ష్యం... మక్కాన్సింగ్






**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగరాన్ని అందమైన నగరంగా రూపొందించడమే కాకుండా స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కృషి చేస్తున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం ఒకటవ డివిజన్ ఆబాది రామగుండంలో ఎన్ టి పి సి సి ఎస్ ఆర్ నిధులు రూ 6.00 లక్షలతో ఆర్ ఓ ప్లాంట్ నిర్మాణ పనులకు , 14.00 లక్షలతో వైకుంట ధామం ప్రహారీ గోడ నిర్మాణ పనులకు ప్రభుత్వ సలహాదారు ( ప్రోటోకాల్ ) హర్కార వేణు గోపాల్ రావు తో కలిసి శంఖుస్థాపన చేసి శిలా ఫలకం ఆవిష్కరించారు. . ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు శ్రీధర్ బాబు , ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల రావు , జిల్లా లోని పొరుగు నియోజకవర్గాల ఎం ఎల్ ఎ ల సహకారంతో సంయుక్తంగా కృషి చేసి రామగుండంలో విద్యుత్ ప్లాంట్ తో పాటు 45 వేల కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్ట్ లను తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ సలహాదారు ( ప్రోటోకాల్ ) హర్కార వేణు గోపాల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమపథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , తాజా మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి -వామపక్ష,ప్రజా సంఘాల డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి మే 7 అక్షరం న్యూస్**




కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తేదీ. మే 6 2025 మంగళవారం రోజున సాయంత్రం 5 గంటలకు పెద్దపల్లి జిల్లా కేంద్రం లో శాంతి ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపిన తర్వాత అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్, అయ్యప్ప గుడి మీదుగా శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడి మడుగుల మల్లన్న, సిపిఐ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర సదానందం,పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ లు మాట్లాడుతూ శాంతి చర్చలకు ముందుకు వచ్చిన మావోయిస్టు పార్టీతో చర్చలు జరిపి, దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని అన్నారు. దండకారణ్య ప్రాంతంలో ఉన్న వేలాది ఖనిజా, అటవీ సంపదను అంబాని, ఆధాని, మిట్టల్ లాంటి పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం లు కుదుర్చుకున్నదని అందులో భాగంగానే అడవుల నుండి ఆదివాసీలను వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నదని, ఆదివాసీలకు అండగా ఉన్న మావోయిస్టు పార్టీని నిర్మూలించడానికి వారిని బూటకపు ఎన్ కౌంటర్ ల పేరుతో చంపుతున్నారని ఆరోపించారు.రష్యా - ఉక్రెయిన్ అలాగే ఇజ్రాయెల్ - పాలస్తీనా యుద్ధం సందర్భంలో మధ్యవర్తిగా ఉండి యుద్ధాన్ని ఆపడానికి మోడీ, మంత్రులు గొప్పలు చెప్పుకున్నారని ఆదివాసీలతో యుద్ధాన్ని ఎందుకు ఆపలేక పోతున్నారని రాజ్యంలో తన బిడ్డలను, ఆదివాసీలను చంపే హక్కు వారికీ ఎవరు ఇచ్చారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా ప్రజలు,మేధావులు, ప్రజాస్వామికవాదులు, కవులు, రచయితలు, లాయర్లు,పాత్రికేయులు చర్చల ప్రతిపాదన, ఒత్తిడి మేరకు ఛత్తీస్ ఘడ్, అక్కడి బీజేపీ ప్రభుత్వం స్పందించిందని దానికి ప్రతిస్పందనగా మావోయిస్టు పార్టీ మేము చర్చలకు సిద్ధమే అని రెండు సార్లు లేఖలు విడుదల చేసిందని, చర్చలకు విఘాతం కలుగకుండా నెల రోజులు కాల్పుల విరమణ పాటించాలని ఇటు తన విప్లవ శ్రేణులకు అలాగే కేంద్ర ప్రభుత్వానికి చెప్పిందని తెలిపారు.దేశ సరిహద్దుల్లో ఉండాల్సిన వంటి సాయుధ బలగాలను ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక సైనిక క్యాంపుల పేరిట లక్షలది మందిని దండకారణ్యంలో మోహరించిందని ఆరోపించారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, ఆదివాసీ, గిరిజనులను అంతం చేసే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులు పెసా చట్టం, 1/70 చట్టం, 5వ, 6వ షెడ్యూల్, అటవీ సంరక్షణ చట్టం, ఆదివాసి ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలకు తప్పకుండ గ్రామ సభ తీర్మానాలను అమలుచేయాలనీ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ శాంతి ర్యాలీ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్, మెంబెర్స్ బందారి రాజలింగు, నక్క సత్యనారాయణతెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా నాయకులు పులిపాక రవీందర్, బండి శంకర్ప్రజా సంఘాల నాయకులు గూళ్ల రాజు, ,టి. సత్యనారాయణ, జి. నర్సయ్య, వి. వెంకన్న, అశోక్, పోషన్న, తిరుపతి, బాలసాని స్వరూప, లింగన్న, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలను తీసుకోవాలి

వైద్య అధికారులకు వడదెబ్బ జాగ్రత్తలపై అవగాహన
రిస్క్ ఏరియా లలో ప్రత్యేక దృష్టి
పెట్టాలి జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి



**పెద్దపల్లి టౌన్ మే 07 అక్షరం న్యూస్**

వైద్యాధికారులకు మరియు ఫార్మసీ ఆఫీసర్లకు జిల్లా అధికారుల కార్యాలయ సముదాయము పెద్దపల్లి లోని మిని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇ- ఔషధి వెబ్సైట్ లో ఇండెంట్ మరియు స్టాక్ ఎంట్రీ ఖర్చు వివరాలు ఫార్మసీ ఆఫీసర్లు నమోదు చేయాలి అని అన్నారు వైద్య అధికారులు వడ దెబ్బ జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని అన్నారు ఓ.ఆర్.ఎస్. డిపోల ను ఏర్పాటు చేయాలి అని అన్నారు ప్రతి మరణంను దానికి గల కారణాలను నమోదు చేయాలి అని తెలిపారు రాబోయే కాలంలో కీటక జనిత వ్యాధులు మరియు సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలను తీసుకోవాలి అని అన్నారు హై రిస్క్ ఏరియా లలో ప్రత్యేక దృష్టి పెట్టాలి అని సూచించారు అధిక శరీర ఉష్ణోగ్రత మరియు ఏదైనా అపస్మారక గందరగోళం లేదా చెమటలు పట్టక పోవడం ఎవరి లోనైన కనిపిస్తే 108 కి కాల్ చేయాలి అని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ల ఎన్.సి.డి. స్పెషల్ డ్రైవ్ ను ఈ నెల ఆఖరు వరకు పూర్తి చేయాలి అని అన్నారు ప్రైవేట్ ఆసుపత్రి లలో ప్రసవాలను తగ్గించాలి అందుకు గల కారణాలను పరిశీలించాలి అని పరిష్కరించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి అని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 3 నెలల లోపు గర్భవతులకు గర్భం వద్దు అనుకునే వారికి వివాహితులకు అవివాహితులకు ఉచితంగా అబార్షన్ కేర్ సేవ కలదని అవసరమైన వారు వినియోగించు కోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజమౌళి డాక్టర్ వాణిశ్రీ డాక్టర్ డాక్టర్ శ్రీ రాములు డాక్టర్ కె. వి.సుధాకర్ రెడ్డి డాక్టర్ బి.కిరణ్ కుమార్ డాక్టర్ వైద్య అధికారులు మరియు ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు అల్లాడుతున్న ధాన్యం రైతులు - గన్ని సంచులు ఇవ్వరు ..

కాటాలు వేసిన బస్తాలు తరలింపు లేదు
ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి ..
తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 8/ వైరా ( అక్షరంన్యూస్)**

వైరా:- అకాల వర్షాల తో ధాన్యం రైతులు అల్లాడుతున్న ప్రభుత్వం, అధికారులు స్పందించడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సాయంత్రం వైరా మండలం లో ఈదురు గాలులతో వచ్చిన వడగండ్ల వానతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు , రైతు ప్రముఖులు చింత నిప్పు మురళి మాట్లాడుతూ వైరా వ్యవసాయ మార్కెట్ లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల, ధాన్యం ఆరబెట్టే దశా వర్షం నీరు బయటకు పోయే అవకాశం లేక ధాన్యం మొత్తం తడిసి పోయింది అన్నారు, అనేక సంవత్సరాలు నుంచి మార్కెట్ అధికారులు దృష్టి కి తీసుకు వచ్చిన ఫలితం లేకుండా పోయింది అన్నారు గోల్డెన్ పాడ్ ,అష్టుర్తి కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు లేక ధాన్యం బస్తాలు కటాల సకాలంలో కావడం లేదు అన్నారు, కటాల అయిన బస్తాలు మిల్లులకు తరలింపు లేక భారీ ఈదురు గాలులతో వచ్చిన వర్షం కు తడిసి పరిస్థితి ఏర్పడింది అని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు దృష్టి సారించి ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు, రైతులు, హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి,మాదపాటి మల్లిఖార్జున్, మాదపాటి వెంకట్,, సామినేని గోవిందరావు, అమరనేని వెంకటేశ్వరరావు, ఆళ్ల శ్రీనివాస్ ,కోటికెన రాజేంద్ర ప్రసాద్, ధర్మారావు, నల్లమోతు రాజా బాబు , ప్రసాద్, కృష్ణ, మాదపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు..

## సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తాం.. గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు కమిటీలు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి మే 7 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జిల్లాల్లోని మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ పరిశీలకులుగా హాజరయ్యారు. జాతీయ, రాష్ట్ర పార్టీ నియమావళి మేరకు గ్రామ, మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకంపై పరిశీలకులు వివరించారు. జిల్లాల్లో ప్రశాంతంగా మంత్రి శ్రీధర్ బాబు ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేస్తామని డీసీసీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ తెలిపారు. ఈసందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మొదట గ్రామ స్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని, తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం కేటాయించి పని చేసేవారిని ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో బలమైన నాయకులను కమిటీల్లో ఎన్నిక చెస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలంకార ప్రాయంగా పదవులను అంటిపెట్టుకునేవారికి అవకాశాలు రావని, కష్టపడితేనే కార్యకర్తల అభిమానం చూరగొని పదవులు దక్కించుకుంటారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్



పార్టీ సంస్తాగత ఎన్నికలు రాష్ట్రానికి ఆదర్శంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, రామిడి తిరుపతి రెడ్డి,గండు సంజీవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, దాన్నాయక్ దామోదర్ రావు, ఆరె సంతోష్,పట్టణ మండల పార్టీ అధ్యక్షులు ,భూషణవేనా సురేష్ గౌడ్, కడర్ల శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చీలిక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గజావేనా సదయ్య, బొజ్జ శ్రీనివాస్, వివిధ అనుబంధ సంఘాల అద్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఐర్యదర్శులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ లో విద్యుత్ భద్రతా వారోత్సవాలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మే 7 అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలోని కేజీ ఎన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యుత్ సంబంధిత అధికారులు మాట్లాడుతూ రైతులు విద్యుత్ మోటర్ల వద్ద నాణ్యమైన సర్వీస్ వైర్లు స్టార్టర్ డబ్బాలను బిగించుకోవాలని సూచించారు విద్యుత్ సమస్యలు తలెత్తితే సొంతగా మరమ్మత్తులు చేసుకోకుండా సిబ్బందికి సమాచారం అందించాలని వినియోగదారులను కోరారు విద్యుత్ ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను నివారించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈలు, లైన్ మన్లు, అసిస్టెంట్ లైన్ మన్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మే 7 అక్షరం న్యూస్:**



ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను మండల కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన గోలి రితినాద్ మరియు రేణికుంట్ల సాయికృష్ణ కి బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షులు సోన్నాయిటెంకం శివరామకృష్ణ, మాజీ ఎంపిటిసి బంగారి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దగేటి రామచంద్రం,బందెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి రోజు కనీసం 6 లారీల నుండి 8 లారీల ధాన్యం లోడ్ తరలించాలి**

**లిలికొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు**

**అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి: మే 07 అక్షరం న్యూస్**

యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి లిముత్తారం మండలంలోనిలి ముత్తారం, మచ్చుపేట, పారుపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలం లోనిలి శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, పెద్దరాత్ పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు.



అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని , ఎక్కడ హమాలీల , రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ముత్తారం మండల హెడ్ క్వార్టర్‌లి లో జరుగుతున్న వరంగల్ – మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీష్ రావు, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, మే -07 అక్షరం న్యూస్**

విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనుల పురోగతి వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి జిల్లాలో మాడల్ స్కూల్స్, గురుకులాలు, జడ్పి ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అదనపు తరగతులు, సైన్స్ ల్యాబ్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు ప్రారంభించాలని , నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. రామగుండం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిన్నోవేషన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం క్రింద గోదావరిఖని పీజీ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు టెండర్ ఒప్పందం పూర్తి చేసుకుని మే 20 నాటికి పనులు ప్రారంభించాలని అన్నారు.జిల్లాలో చేపట్టిన చిల్డ్రన్ హోమ్ నిర్మాణంలో పురోగతి సరిగ్గా లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. కోటి పది లక్షల రూపాయలతో చేపట్టే ఐటిఐ ఇన్నోవేషన్ పనుల టెండర్లు పూర్తి చేసి 5 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి అనితా శింగనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి పనులు కట్టు దిట్టంగా చేపట్టాలి

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మే 20 నాటికి లబ్ధిదారులకు 2బీ.హెచ్.కే ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలి**

**తడి చెత్త పోడి చెత్త సేకరణ పై విస్తృత ప్రచారం కల్పించాలి**

**పట్టణంలో ఆస్తి పన్ను 6 కోట్లకు పెంచుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు**

**పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, మే -07 అక్షరం న్యూస్**

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే పట్టణ అభివృద్ధి పనులను కట్టుదుట్టంగా చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సీవరేజి లైన్ మొదలగు మౌలిక వసతుల పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగు నీటి సరఫరా పకడ్బందిగా ప్రతి ఇంటికి జరుగుతుందో లెదో పరిశీలించి 15 రోజులలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిఇంటికి లబ్ధిదారుని పేరు పై విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాలని, మే 20 నాటికి లబ్ధిదారులకు ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 2 బీ.హెచ్.కే ఇంటికి పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు అందాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 25 కిలో మీటర్ల పైప్ లైన్, 3 ట్యాంకులు, 2 వేల ఇండ్లకు కనెక్షన్ మంజూరు జరిగిందని , వీటిని సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనుల పై నివేదిక అందించాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో పట్టణ ప్రగతిని అంచనా వేస్తూ ప్రతి రోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా కూడా త్రాగు నీరు ఇబ్బంది రావద్దని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొవాలని కలెక్టర్ సూచించారు. మే చివరి నాటికి పెద్దపల్లి పట్టణంలో ఎక్కడా డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి టౌన్ లో కమర్షియల్ కార్యకలాపాలు జరుగుతున్న భవనాలు, ప్రజల నివాసాల నుంచి వసూలు చేసే ఆస్తి పన్నును సమీక్షించుకోవాలని, సంవత్సరానికి కనీసం 6 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు జరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఉన్న లేఔట్ ప్రతిపాదనల పై కలెక్టర్ చర్చించారు. పట్టణంలో ఎక్కడా కూడా అక్రమ లెఔట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ నుంచి తీసుకున్న అనుమతి కంటే అధికంగా ఫ్లోర్ నిర్మించే వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.పారిశుధ్య నిర్వహణ పై కలెక్టర్ సమీక్షిస్తూ, తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం పై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. డిసెంబర్ 31 వరకు 100% సెగ్రిగేషన్ సాధ్యం కావాలని అన్నారు. ప్రజల ముందే చెత్త వెసి తడి చెత్త, పోడి చెత్త వేరు చేయడంలో మున్సిపల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను చూపించాలని వేరు వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించే ప్రజలను సన్మానించాలని అన్నారు.పట్టణంలో ఎక్కడా విద్యుత్ 3వ వైర్ లేకుండా ఉండటానికి వీలు లేదని అన్నారు. పట్టణంలో 3వ విద్యుత్ వైర్ పెండింగ్ ఉన్న చోట్ల వెంటనే చేపట్టాలని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ అధికారులతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "అల్లూరి" స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక, మతోన్మాద ఫాసిస్ట్ విధానాల పై పోరాడుదాం...:

**– సమ్మెట తిరుపతి జిల్లా నాయకులు "ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్)"**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

"పి వై ఎల్" జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్గాం మండలం పెద్దంపేట రైల్వే గేటు వద్ద అల్లూరి సీతారామరాజు101 వ వర్ధంతి సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరికి పూలమాలవేసి నివాళులు అర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం "పి వై ఎల్" జిల్లా నాయకులు సమ్మెట తిరుపతి మాట్లాడుతూ ఆనాడు దేశ స్వాతంత్రం కొరకు "అల్లూరి" 26 ఏళ్ళ యవ్వన ప్రాయంలోనే తెల్లదొరలతో విరోచితంగా పోరాడి అసువులు భాసిన మన్యం వీరుడు, విప్లవ వేగుచుక్క అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. నేడు కేంద్రంలో మోడీ బిజెపి ప్రభుత్వం ప్రతి ఏడాది 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఉపాధి కల్పించకుండా యువతను నిర్వీర్యం చేస్తున్నదని అలాగే ప్రశ్నించే గొంతులను నొక్కి జైల్లో బందిస్తున్నారని ఐటీ, ఈడి, సిబిఐ లాంటి తదితర న్యాయ వ్యవస్థలను, తన జేబు సంస్థలుగా మార్చుకుంటుందని దుయ్యబట్టారు.అందుకే నాడు బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళు పరిగెత్తించిన మన్యం అల్లూరి వారసత్వంతో నేడు దేశంలోని యువత ఏకమై మోడీ ప్రజావ్యతిరేక, మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడు మాత్రమే అల్లూరికి మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సి పి ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య, పైడిపల్లి రమేష్, పి వై ఎల్ నాయకులు నల్లతీగలరమేష్, తమ్మనవేణి రాజేశం, జంపయ్య, పవన్, సాగర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## రెవిన్యూ,గృహ నిర్మాణ,శాఖ మంత్రి పొంగులేటి.

**వాజేడు/నూగూరు వెంకటాపురం,మే 7/అక్షరం న్యూస్:-**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికి పేద వాడి కలలను నిజం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధ వారం వాజేడు,వెంకటాపురం మండలాల్లో స్థాని క శాసనసభ్యులు తెల్లం వెంకటరావు,జిల్లా కలె క్టర్ టి.ఎస్ దివాకర తో కలిసి సుడిగాలి పర్య టన చేశారు.వెంకటాపురం వాజేడు మండలా లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజచేసి ప్రారంభోత్సవాలు చేశారు.వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణం,నాగారం నుండి పాయ బాట్ల వరకు నాలుగు లక్షల రూపాయల వ్యయం తో బి.టి రోడ్డు నిర్మాణం,150 లక్షల వ్యయంతో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం,ఎద్చర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్షలతో బి.టి. రోడ్డు నిర్మాణ పను లకు శంకుస్థాపన చేశారు.14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనాన్ని మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,ఎస్పీ శబరిష్ ,ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రాలతో కలిసి ప్రారంభించారు.అనంతరం కొంగాల గ్రామంలో 57 మందికి,నాగారం గ్రామం 64 మందికి ఇంది రమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందచేశారు.అనం తరం వెంకటాపురం మండలం కేంద్రంలో 60 లక్షల వ్యయం గల పంచాయతీరాజ్ ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.పాత్రాపురం గ్రామంలోని రైతు వైదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచే శారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి మాట్లాడుతూ..గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడి తప్పిన ప్పటికీ పేదవాడి కలను సాకారం చేయ డం కొరకు నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వా లనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంద న్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి ఉగాది నుండి పేదలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు.గత పాలకులు యువతకు అరకొరగా ఉద్యోగ అవ కాశాలు కల్పించగా నేటి ప్రజా





ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకా శాలు కల్పించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మారిందని తెలిపారు.రాష్ట్రంలోని నిరుద్యోగు లకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుం దని తెలిపారు.నిరుపేద విద్యార్థినీ,విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను తుడవడమే లక్ష్యంగా ముందు కు సాగుతున్నారని కొనియాడారు.పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు.

## విద్యావనరుల కేంద్రాన్ని సందర్శించిన డీఈవో మాధవీ





**ఓదెల/ పెద్దపల్లి మే07 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల మీద డీఈవో మాధవి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలు, సమ్మర క్యాంప్ లు, సప్లిమెంటరీ పరీక్ష లకు ముందస్తు చర్యలు, వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు అందించాల్సిన దుస్తులు మరియు పాఠ్య పుస్తకాలు, అమ్మ ఆదర్శ పాఠశాల ఆధ్వర్యం లో జరుగుతున్న భావన నిర్మాణాలకు సంబంధించిన పనులు, పాఠశాల భవనాలకు రంగులు లాంటి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో తెలుసుకొని వీలైనంత తొందరగా వాటిని పూర్తిచేసిచే బడి బాట సమయానికి అన్ని సిద్ధం అయ్యే విధంగా ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని సూచనలు చేశారు పాఠశాల విద్యార్థులకు అందించే దుస్తులు కుడుతున్న మహిళా గ్రూపు సంఘాలను కలిసి ప్రత్యక్షంగా పని ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు.ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో లో ఓదెల మండల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఓదెల ఎంఈఓ మరియు ఓదెల మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎర్ర రమేష్ , క్లస్టర్ హెడ్మాస్టర్లు లక్ష్మీ నారాయణ మరియు ఎట్టం శ్రీనివాసులు , సిఆర్పి లు, ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్లు, సీసీఓ మరియు ఐ ఆర్ టి టీచర్ గాయత్రి , ఏపీఎం లతా మంగేశ్వరి సీసీ విజయ తోపాటు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## రాజగోపాల్ నేత్రాలు సజీవం



**ఓదెల/ పెద్దపల్లి మే 07(అక్షరం న్యూస్)**

నేత్రదానం చేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు మిట్టపల్లి రాజగోపాల్ అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, మాజీ సర్పంచ్ పోతుగంటి రాజు.. నాంసానిపల్లి నివాసి అయిన మిట్టెపల్లి రాజగోపాల్ (విశ్రాంత ఉపాధ్యాయుడు) ప్రమాదానికి గురి కాగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి మృతుడి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో , ఎల్ వి పి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులు భార్య మహాలక్ష్మి కుమారులు నాగరాజు రూపేష్ కూతురు సోనీ మరియు నేత్ర సేకరణ చేసిన సతీష్ కు,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ వేణు,క్యాతం మల్లేశం, డాక్టర్ ఇప్పనపల్లి. వెంకటేశ్వర్లుక్యాతం వెంకటేశ్వర్లు,అల్లం సతీష్,బైరి వినోద్,మేరుగు సారంగం,బి.సంతోష్ పాల్గొని దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచిపోవాలి

**అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి.**

**అంతర్గ తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ కు వినతిపత్రం సమర్పించిన అంతర్గం బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్**

**జ్యోతి నగర్ ఎన్ టి పి స మే 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ్ రెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి కందుల సంధ్యారాణి ఆదేశాలతో బుధవారం అంతర్గం బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో అంతర్గం తహసీల్దార్ తుం రవీందర్ పటేల్ కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుభాష్ మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది మరియు వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది. పర్యాటక వీసా, వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది.ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని హెచ్చరించడం జరిగింది.భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపో వలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తం గా ,అలాగే మన రామగుండం ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే మున్సిపల్ కమిషనర్ గారు మండల రెవెన్యూ అధికారిగారు పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అంతర్గం భారతీయ జనతా పార్టీ కోరడం జరుగుతుంది. వీలు అయిత అనుమాన స్పదంగా ఉన్న ప్రతి ఇల్లుని తనిఖీ చేయాలని కోరారు. ప్రతి ఇంటిని ఈ దేశం తిండి తిని ఈ దేశపు గాలిపీలిచి పాకిస్తాన్ జిందాబాద్ అనేవారు కూడా పాకిస్తాన్ కి వెళ్ళిపోవాలని హెచ్చరిం చడం జరిగింది .



ఈ కార్యక్రమంలో బీజేపీ అంతర్గం మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, భూషిపాక సంతోష్, కొల్లూరి లక్ష్మణ్, అలకుంట మల్లేష్, మాడ అనిల్ రెడ్డి, బాలసాని సత్యంగౌడ్, ఆవుల విజయ్, పాల్ ఆకుల హరీష్, మీడివేల్లి అంజి, బొంతు రఘు, గోల్లూరి పురుషోత్తం, తోటది శ్రీనివాస్, ధన, మాడ ప్రభాకర్ రెడ్డి, బాధవత్ అనిల్ నాయక్, గంట రవీందర్ రెడ్డి, నవీన్, సురేష్, స్వామి తదితరులు పాల్గున్నారు.



## క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందానికి అభినందనలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, మే - 07 అక్షరం న్యూస్**

క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని లిజిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుల్తానాబాద్ కు చెందిన నిట్టూరి మానస అనే మహిళకు గతంలో రెండు సీజేరియన్ ఆపరేషన్ లు జరిగాయని, గర్భ సంచి లో పెద్ద గడ్డలతో మహిళ తీవ్రమైనా కడుపు నొప్పి తో బాధ పడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిందని, మహిళకు అవసరమైన పరీక్షలు చేసి, మే 7 న గైనకాలాజిస్ట్ డా. స్రవంతి,జనరల్ సర్జన్ , డా. సాయి ప్రసాద్, లాప్రోస్కోప్ సర్జన్ డా. అమర సింహ రెడ్డి, సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్,డా. రామం,డా. స్వాతి, డా. సౌరయ్య కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ హిస్టక్టమ్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగిం చుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 07 అక్షరం న్యూస్ :**

రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదివిన 1993-94 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు బుధవారం సెంటినరీ కాలనీలోని సాయిరాం గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 32 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సదర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువు గణపతి శాస్త్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నేత్రదాతకు ఘన నివాళి

**ఓదెల/ పెద్దపల్లి మే 07 (అక్షరం న్యూస్)**



నేత్రదాత మేకల కుమార్ సంస్మరణ సభను మృతుడి స్వగృహంలో నిర్వహించిన సదాశయ ఫౌండేషన్ నేత్రదాత మేకల కుమార్ సంస్మరణ సభను స్వగృహంలో సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల అధ్యక్షుడు డాక్టర్ కోంద్ర వేణు ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించి, జ్ఞాపికను నేత్రదాత భార్య సరోజన,తల్లి పోచక్క, కుమారులు రాకేష్-పవన్ లకు అందజేసి ధన్యవాదాలు తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఓదెల సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం,అల్లం సతీష్, బైరి వినోద్,బి.సంతోష్, పాల్గొని నేత్రదాతకు నివాళులు అర్పించి,కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ప్రచార కార్యదర్శి వాసు,గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు నూక రమేష్ అభినందనలు తెలిపారు.

## నీళ్లను ఆపితే అణ్వాయుధ దాడి చేస్తాం: వార్నింగ్ ఇచ్చిన పాకిస్థాన్



మాస్కో: తమకు రావాల్సిన నీటిని అడ్డుకున్నా.. లేక దారి మళ్లించినా.. దాన్ని పూర్తి స్థాయిలో తిప్పికొడుతామని, అవసరమైతే అణ్వాయుధ దాడి(%చీబషశ్రీమఝతీ ్‌ఝఎ%)కి కూడా పాల్పడుతామని పాకిస్థాన్ వార్నింగ్ ఇచ్చింది. రష్యాలోని పాకిస్థాన్ అంబాసిడర్ మొహమ్మద్ ఖలీద్ జమాలీ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా మీడియా టీఏఎస్ఎస్ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇండో, పాక్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తలు నెలకొన్న విషయం తెలిసిందే. పాక్ చర్యలను ఖండిస్తూ సింధూ జలాలను ఆపేందుకు భారత సర్కారు సిద్ధమైంది. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తూ.. తాజాగా చీనాబ్ నది నీటిని రిలీజ్ చేయడం లేదు.ఒకవేళ నీళ్లను అడ్డుకున్నా లేక దారి మళ్లించినా పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని ఆ అంబాసిడర్ పేర్కొన్నారు. నీళ్లను అడ్డుకోవడాన్ని, డైవర్ట్ చేయడాన్ని యుద్ధ చర్యగా భావిస్తామని, దీన్ని పూర్తి స్థాయిలో తిప్పికొడుతామన్నారు. ఏప్రిల్ 22వ తేదీన పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకు మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే రెండు దేశాల సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రెండూ అణ్వాయుధ దేశాలే అని, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని ఆయన అన్నారు.

## కాన్పూర్‌లో భారీ అగ్నిప్రమాదం..

### ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సజీవ దహనం

కాన్పూర్: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం



రాత్రి కాన్పూర్‌లోని చమన్ గంజ్ ప్రాంతంలో ఉన్న ఓ నాలుగు అంతస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. దీంతో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సజీవ దహనమయ్యారు. బిల్డింగ్‌లోని మొదటి అంతస్తుల్లో ఫుట్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఉన్నది. మిగిలిన రెండు అంతస్తుల్లో ఓ కుటుంబం నివసిస్తున్నది. ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.

12 ఫైరింజన్లతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపు చేశారు. మూడో అంతస్తుతో రెండు మృతదేహాలు లభ్యమయ్యాయని ఏసీపీ తేజ్ బహదూర్ సింగ్ చెప్పారు. పిల్లల బెడ్ రూమ్‌లు నాలుగో అంతస్తులో ఉన్నాయని, సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు ఎడీఆర్ఎఫ్ సిబ్బంది వారిని రక్షించారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స కోసం దవాఖానకు తరలించామని చెప్పారు. అయితే పూర్తిగా కాలిపోవడంతో వారు కూడా మరణించారని చెప్పారు. మృతులను డానిష్ (45) అతని భార్య నజ్మీ సాబాగా గుర్తించామన్నారు. అతని ముగ్గురు పిల్లలు కూడా మరణిచారని వెల్లడించారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని, ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ట్రంప్ సంచలన ప్రకటన.. విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పాలనలో దూకుడు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగుల తొలగింపులు, సుంకాల మోత వంటి సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్న ట్రంప్.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సారి ఆయన సినిమా పరిశ్రమపై పడ్డారు. అమెరికాలో విడుదల చేసే విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు (100విధించనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. అమెరికన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.విదేశీ సినిమాల వల్ల హాలీవుడ్ నష్టపోతోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా బయట షూటింగ్ చేసి తమ దేశంలో రిలీజ్ చేసే అన్ని రకాల సినిమాలపై వంద శాతం పన్ను విధిస్తున్నట్లు ప్రకటించారు. అమెరికాలో సినీ పరిశ్రమ వేగంగా పతనమవుతోందని ఈ సందర్భంగా ట్రంప్ అన్నారు. ఇతర దేశాలు ఒక్కటైన హాలీవుడ్‌ను నాశనం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. దర్శక, నిర్మాతలు, స్టూడియోలను అమెరికా నుంచి దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇందుకోసం అన్ని రకాల ప్రోత్సహకాలను అందిస్తున్నాయన్నారు. ఈ కారణంగా హాలీవుడ్ నాశనమవుతోందని వ్యాఖ్యానించారు. ఇది దేశ భద్రతకు ముప్పుగా అభివర్ణించారు. అందుకే విదేశాల్లో నిర్మించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై వంద శాతం సుంకం విధించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించేలా వాణిజ్య శాఖను ఆదేశిస్తున్నట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

# నల్లకోటుపై తెల్లకోటు ఆసక్తి!

### 'లా' కోర్సుపై డాక్టర్లు, ఇంజినీర్ల మక్కువ –లాసెట్‌కు పెరుగుతున్న డిమాండ్

### మొత్తంగా 53 వేల మంది దరఖాస్తు –హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి



'లా' కోర్సు ఇటీవలీ కాలంలో అత్యంత డిమాండ్ ఉన్న కోర్సుల్లో ఒకటి. చివరకు ఇంజినీరింగ్‌లో కూడా సీట్లు మిగులుతున్నాయి.. కానీ లా కోర్సుల్లో మిగలడంలేదు. అంతగా ఈ కోర్సులకు డిమాండ్ ఉంటున్నది. ఇది వరకు ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులే లా కోర్సులో చేరేవారు. ఇటీవల బీఎస్సీ గ్రాడ్యుయేట్లు కూడా చేరిన దాఖలాలున్నాయి. తెల్లకోటు ధరించాల్సిన డాక్టర్లు, నల్లకోటు వైపు ఆసక్తి చూపుతున్నారు. ఇంజినీర్లు లా కోర్సుపై మనసు పారేసుకుంటున్నారు.ఈ సారి డాక్టర్లు, ఇంజినీర్లు లాసెట్‌కు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. లాసెట్, పీజీ లాసెట్ దరఖాస్తుల గడువు ఈ నెల 30తో ముగిసింది. రూ. 500 ఆలస్య రుసుముతో ఈ నెల 10 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముంది. ఇప్పటి వరకు ఎంబీబీఎస్ డాక్టర్లు 107 మంది, దంత వైద్యులు 63 మంది, బీహెచ్ఎంఎస్ పూర్తిచేసిన వారు 22 మంది, బీఏఎంఎస్ అర్హత గల వారు 17 మంది సైతం లాసెట్‌కు దరఖాస్తుచేసుకున్నారు.ఇక బీయూఎంఎస్ పాసైన వారు నలుగురు, బీఎన్‌వైఎస్ చదివిన వారు 8, ఫిజియోథెరపీ వారు 45 మంది, బీహెచ్ఎంసీటీ నుంచి 60 మంది లాసెట్‌కు దరఖాస్తుచేసుకున్నారు. లాసెట్‌కు ఆదివారం వరకు మొత్తంగా 53,165 దరఖాస్తులొచ్చాయి. నిరుడు మొత్తంగా 50, 567 మంది దరఖాస్తు చేసుకోగా, ఇప్పటి వరకు 3వేల మంది అధికంగా దరఖాస్తులు సమర్పించారు. 8,423 మంది బీటెక్ గ్రాడ్యుయేట్లు ఐప్లై చేసుకున్నారు. మొత్తం దరఖాస్తుల్లో 15% బీటెక్ వారి నుంచే వచ్చాయి. అర్కిటెక్చర్ 23, బీ డిజైన్ వారు ఐదుగురు, బీఎఫ్ఏ వారు 22 మంది దరఖాస్తు చేశారు.కంప్యూటర్ కోర్సులైన బీసీఏ నుంచి 274, ఫార్మా –డీ పూర్తిచేసిన వారు 64, బీ ఫార్మసీ వారు 634 మంది దరఖాస్తులు సమర్పించారు. బిజినెస్, మేనేజ్‌మెంట్ కోర్సులైన బీబీఏ నుంచి 834, బీబీఎం నుంచి 114 మంది దరఖాస్తు చేసుకున్నారు. సోషల్ వర్క్ కోర్సు పూర్తిచేసినవారు మరో 20 మంది లాసెట్‌కు దరఖాస్తు చేశారు. ఆలస్య రుసుములతో ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముంది. జూన్ 6న లాసెట్ రాత పరీక్షను నిర్వహించనున్నారు.

# గతంలో తన మాటలను రేవంత్ మరిచారా?

### కన్వెన్షన్ సెంటర్లపై చర్యలు తీసుకుంటారా? –ఆక్రమణలపై హైకోర్టు సీరియస్ వ్యాఖ్యలు

### 4 వారాల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశాలు –ఎగువన బడాబాబుల కన్వెన్షన్ సెంటర్లు

### కాంగ్రెస్ పార్టీ నేతలకు చెందినవి కాబట్టే అధికారులు అటు చూడటం లేదన్న విమర్శలు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు నిజాం ప్రభుత్వం హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలను నిర్మించింది. మొన్నటికి మొన్న కృష్ణా, గోదావరి ఎండిపోయి వేసవిలో తాగునీటి సమస్య వస్తే ఈ జలాశయాలే నగరవాసుల దాహం తీర్చాయి. కొంతమంది శ్రీమంతులు ఈ చెరువుల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించుకొని మురుగు కాల్వలను జంటజలాశయాల్లో కలిపారు. సామాన్యుల తాగునీటి చెరువుల్లో మురుగు నీరు కలపడాన్ని చూస్తూ ఊరుకుంటే.. అక్రమ నిర్మాణాలను అలాగే వదిలేస్తే.. ఇక నేను ప్రజాప్రతినిధిగా విఫలమైనట్టా? కాదా? –2024, ఆగస్టు 26న కోకాపేటలో హరేకృష్ణ హెరిటేజ్ టవర్స్ అనంతశేష స్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి. హైదరాబాద్ నగరానికి తాగునీటిని అందించే జంట జలాశయాలు కలుషితమవుతున్నాయని, వాటిని పరిరక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు విఫలమైందని హైకోర్టు ప్రశ్నించడంతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పరిధిలోని ఆక్రమణలపై మళ్లీ చర్చ మొదలైంది. నిరుడు రేవంత్‌రెడ్డి హడావుడి చేసి హైడ్రాను పంపి ఈ జలాశయాల పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయించినా తర్వాత ఒక్కసారిగా గప్‌చుప్ అయ్యారు. జలాశయాల విషయంలో రేవంత్ సర్కారు వెనక్కి తగ్గింది. పొంగులేటి రాజభవనమో.. వివేక్ విస్తరణ మహిమో గాని మొత్తానికి కాంగ్రెస్ నేతల భవనాలే అధికంగా ఉండటంతో ఇక మారు మాట్లాడకుండా సైలెంట్ అయింది. కానీ జీవో 111 పరిధిలో ఉన్న స్థానికులు కొందరు దీనిపై భగ్గుమన్నారు. పెద్ద మంగలారానికి చెందిన మందాడి మాధవరెడ్డి వేసిన పిల్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు జలాశయాల పరిరక్షణ, కాలుష్యంపై సీరియస్ వ్యాఖ్యలు చేసింది. జలాశయాల పరిధిలో ఆక్రమణలు, మురుగునీరు చెరువుల్లోకి చేరటంపై నివేదిక కోరింది. అక్కడున్న కన్వెన్షన్ సెంటర్ల కారణంగా వస్తున్న మురుగు.. కాలవల ద్వారా చెరువుల్లోకి చేరుతున్నది. ఇది అందరికీ కనిపిస్తున్నా ఏ అధికారీ ఆ దిక్కు చూడడు. ఇదేంటని ప్రశ్నించరు. ఎప్పుడైనా ఉన్నతాధికారులు, న్యాయస్థానాలు మొట్టికాయలు వేస్తే అప్పటికప్పుడు కొంత హడావుడి చేసి మళ్లీ చేతులు దులిపేసుకోవడం పరిపాటిగా మారింది.'మురుగు' సాగరాలు!..చారిత్రక జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్ (గండిపేట), హిమాయత్‌సాగర్ మురుగుతో కలుషితమవుతున్నాయి. 3.9 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉన్న ఉస్మాన్‌సాగర్ 46 చదరపు కిలోమీటర్ల వైశాల్యంతో ఉన్నది. దీని పరిధిలో 84 గ్రామాలున్నాయి. ఉస్మాన్‌సాగర్ సమీపంలో నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ప్రాంతాలు ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందాయి. హిమాయత్‌సాగర్ కూడా 2.9 టీఎంసీల సామర్థ్యంలో 35 చదరపు కిలోమీటర్ల పరీవాహక ప్రాంతంతో విస్తరించి ఉన్నది. దీని పరిధిలోకి శంషాబాద్, మొయినాబాద్, అజీజ్‌నగర్, కొత్వాల్‌గూడ, కవ్వగూడ, సుల్తాన్‌పల్లి, నర్కుడ, నాగిరెడ్డిగూడ తదితర ప్రాంతాలు వస్తాయి. ఎగువ ప్రాంతాల్లో విచ్చలవిడిగా వెలుస్తున్న కన్వెన్షన్ సెంటర్లు, వ్యాపార సముదాయాల ద్వారా వెలువడే మురుగునీరు ఈ జలాశయాల్లోకి వచ్చి చేరుతున్నది. నగరవాసులకు సరఫరా అవుతున్న నీటిలో సగం వరకు మురుగునీరు కలుస్తున్నదన్నదని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎగువ ప్రాంతాలైన శంకర్‌పల్లి, బుల్కాపూర్, మోకిల, జన్వాడ ప్రాంతాల్లో వెలసిన కన్వెన్షన్ సెంటర్లు, నిర్మాణాల ద్వారా వస్తున్న మురుగు మొత్తం ఉస్మాన్‌సాగర్‌లోకి వచ్చి చేరుతున్నది. మొయినాబాద్, శంషాబాద్ మండలాల పరిధిలోని అజీజ్‌నగర్, సురంగల్, కొత్వాల్‌గూడ తదితర ఎగువ ప్రాంతాల్లో వెలసిన కన్వెన్షన్లు సెంటర్లు, ఇతర లే అవుట్లు, వ్యాపార సముదాయాల నుంచి వస్తున్న మురుగు హిమాయత్‌సాగర్‌లో కలుస్తున్నది. ఇంత బాహాటంగా తాగునీరు కలుషితమవుతున్నా సంబంధిత యంత్రాంగం పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. హిమాయత్‌సాగర్, గండిపేట పరీవాక ప్రాంతాల్లో కన్వెన్షన్ సెంటర్లను నిర్మించడం ఏమిటని హైకోర్టు ఇటీవల ప్రభుత్వ ఉన్నతాధికారులను ప్రశ్నించింది. జీవో 111కు విరుద్ధంగా చేపట్టిన ఆ అక్రమ నిర్మాణాలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.కాంగ్రెస్ నేతలవే ఎక్కువ!..జంటజలాశయాల పరిధిలో నిర్మించిన ఫామ్‌హౌస్‌లు, నిరుడు సీఎం రేవంత్‌రెడ్డి జంట జలాశయాల్లో ఆక్రమణలపై మాట్లాడుతూ ప్రజలు మురుగునీటిని తాగాలా? అందుకే హైడ్రాకు అన్ని అధికారాలూ ఇస్తున్నామని చెప్పినా ఆక్రమణల తొలగింపుపై పెద్దగా అడుగులు పడలేదు. అక్కడ కాంగ్రెస్ నేతల ఫామ్‌హౌస్‌లు ఎక్కువగా ఉండటంతో వారి ఒత్తిడి మేరకు ప్రభుత్వం వెనక్కి తగ్గినట్టు తెలుస్తున్నది. మళ్లీ ఇప్పుడు హైకోర్టు జంటజ లాశయాల ఆక్రమణలపై ప్రభుత్వానికి చురకలం టించడం.. నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో ఈ అంశంపై చర్చ జరుగుతున్నది. 'అసలు జంట జలాశయాలపై రేవంత్‌రెడ్డి మొదట్లో మాట్లాడిన మాటలకు ఎందుకు కట్టుబడి ఉండటం లేదు? అక్కడ పొంగులేటి, కేవీపీ, వివేక్ వంటి నేతల నిర్మాణాలు ఉన్నాయనే వెనక్కు తగ్గారా?' అంటూ అప్పట్లో అందరిలోనూ ప్రశ్నలు తలెత్తాయి. ఒకప్పుడు గంగాళాలుగా ఉన్న జంట జలాశయాలు ఇప్పుడు తాంబాళాలయ్యాయి. వాటి పక్కనే రాజభవనాలు వెలిశాయి. వాటిలో ఎక్కువగా కాంగ్రెస్ నాయకులవే ఉన్నాయి. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, పట్నం మహేందర్‌రెడ్డి, కేవీపీ రాంచందర్‌రావు, పల్లంరాజు వంటివారి భవనాలు ఉన్నాయి.

కన్వెన్షన్ సెంటర్లపై చర్యలేవి?..జంట జలాశయాల పరీవాహక ప్రాంతాల్లో కాలుష్య, కలుషిత ప్రేరేపిత కార్యకలాపాలు నిర్వహించటం, సముదాయాలు ఏర్పాటు చేయటం నిషేధం. కానీ ఇష్టానుసారంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల ఎగువ ప్రాంతాల్లో పెద్ద పెద్ద కన్వెన్షన్ సెంటర్లు వెలిశాయి. హైకోర్టును ఆశ్రయించిన స్థానికుడు తన పిటిషన్‌లో పేర్కొన్న ప్రకారం అక్కడ ఉన్న ఐదు కన్వెన్షన్ సెంటర్లతో చెరువుల్లోకి మురుగునీరు వచ్చి చేరుతున్నది. ఈ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించే ఒక్కో కార్యక్రమానికి మూడు నుంచి నాలుగు వేల మంది జనాభా వస్తుంటారు. అక్కడి కార్యకలాపాల నుంచి మురుగు, సమీప గ్రామాల నుంచి వెలువడే మురుగు అంతా దిగువన ఉన్న చెరువు లింకు కాలువల్లోకి వచ్చి వాటి ద్వారా జలాశయాల్లో కలిసిపో తున్నది. వీటి పరిరక్షణపై ఎందుకు సర్కారు ఉదాసీనతగా ఉంటున్నదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. నగర వాసులకు శుద్ధజలాలు అందిస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఈ అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, జీవో 111 పరిధిలోని నివాసితులు ప్రశ్నిస్తున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని కొత్వాల్‌గూడలో ఏకంగా హిమాయత్‌సాగర్ చెరువును ఆనుకొని ఓ కన్వెన్షన్ సెంటర్ ఉన్నది. ఇక్కడి నుంచి మురుగునంతా చెరువులోకే వదులుతున్నారు. శంషాబాద్ రెవెన్యూ మండల పరిధిలోని కొత్వాల్‌గూడ సర్వే నంబర్ 54లో 270 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. అందులో అత్యధిక భాగం పలు ప్రజా అవసరాలకు వినియోగించారు. ఏపీ ఇంజినీరింగ్ రీసెర్చ్ ల్యాబొరేటరీ, హుడా, పర్యాటక శాఖ, రైల్వే వర్క్ షాప్‌లకు భూమి కేటాయించారు. 120 ఎకరాల్లో గత కేసీఆర్ ప్రభుత్వం రూ.180 కోట్లతో కొత్వాల్‌గూడ ఎకో టూరిజం పార్కును అభివృద్ధి చేసింది. ఇవిగాక చౌడమ్మ ఆలయం, హనుమాన్ ఆలయం, శ్మశానవాటిక ఉన్నాయి. ఇవన్నీ పోను 52 ఎకరాల భూమి మిగిలింది. ఈ విస్తీర్ణం 26 మంది ప్రైవేట్ వ్యక్తుల పేరిట ఉండటం.. దీనిపై ఉమ్మడి ఏపీ నుంచి కోర్టులో వివాదం కొనసాగుతుండగా ఇటీవల ఈ భూమి ప్రభుత్వానికి చెందినదిగా జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. ఆ భూమిలో కొంతమంది ఓ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించి నడుపుతున్నారు. ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలంటూ దాదాపు నాలుగు నెలల క్రితం శంషాబాద్ రెవెన్యూ అధికారులను న్యాయస్థానం ఆదేశిస్తూ నోటీసులు జారీచేసింది. అయినా అధికారులు అక్కడికి వెళ్లి కేవలం బోర్డు పెట్టి తిరిగి వచ్చారు. కానీ స్వాధీనం చేసుకోకపోవడంతో కన్వెన్షన్ సెంటర్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

## మన్యం వీరుడు అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్ధాం...



పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)

మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు వందో వర్ధంతి సందర్భంగా కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామంలోని అల్లూరి విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు అల్లూరి వర్ధంతి సభను ఉద్దేశించి ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా విశాఖ మన్యం ప్రాంతంలో అడవి బిడ్డలను కూడగట్టి వారికి అక్షరాలను యుద్ధం నైపుణ్యాలను నేర్పించి పోరాట బాటలో నడిపిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో నేటి యువతరం మతోన్మాదానికి వ్యతిరేకంగా స్వదేశీ పాలకుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని మన్యం వీరుడు అల్లూరి ఆనాడు ఈ దేశ సంపదను దోచుకుంటున్న వలస వాదులకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయి విద్యార్థి యువకులు అల్లూరి అందించిన స్ఫూర్తితో ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలకై ఉచిత విద్య వైద్యం కై పోరాడాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సాయి రమేష్ దాస్ రాజు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ ..బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..



**జై జవాన్ జై కిసాన్ అంటూ జాతీయ పతాకాలతో బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ప్రదర్శన చేపట్టి కార్యకర్తలతో ప్రతిజ్ఞ...**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 7 /వైరా ( అక్షరంన్యూస్)

పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు భారత ప్రధాని మోడీ సారధ్యంలో ఆపరేషన్ సింధూర్ పేరుతో సైనికులు యుద్ధం ప్రారంభించి విజయవంతం చేశారని భారత దేశ పౌరులంతా రాజకీయాలకతీతంగా సైనికులకు అండగా నిలవాలని మన ధైర్యం కల్పించాలని బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో యుద్ధం విజయవంతమైన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జై జవాన్ జై కిసాన్ అంటూ జాతీయ పతాకాలతో బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఓదేశ క్షేమం కోరుతూ సైనికులకు మనోధైర్యం కల్పించాలని ప్రధాని మోడీ నాయకత్వంలో సైనికులు చేపట్టిన యుద్ధం విజయవంతం కావాలని బిజెపి జాతీయ నాయకుల పొంగులేటి సుధాకర్ రెడ్డి వైరా శాస్త్రి నగర్ లోని షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు.హెూమం మహా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతంలో భారతీయులను పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు చేసి కాల్చి చంపటం బాధాకరమని అన్నారు దానికి ప్రతీకారంగా పాకిస్తాన్ దేశంపై భారత ప్రధాని మోడీ సారధ్యంలో సైనికులు యుద్ధం ప్రారంభించి ఆపరేషన్ సక్సెస్ చేశారని అన్నారు. దీనికి ఇండియా పౌరులుగా సైనికులను అభినందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు జిల్లా నాయకులు నన్నే ఉదయ ప్రతాప్ బిజెపి నాయకులు వెంకటకృష్ణ నరేష్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పహల్గాంలో సిందూరాన్ని కోల్పోయిన మహిళల కన్నీటి కెరటమే “ఆపరేషన్ సింధూర్”





- దేశం జోలికొస్తే సహించేది లేదు..
- అవసరమైతే యుద్ధానికైనా సిద్ధమే..
- బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి
- ఆపరేషన్ సిందూర్ విజయం పట్ల హర్షం..
- పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు నేతృత్వంలో పూజలు
- సైన్యానికి, మోడీకి ఆశీస్సుల కోసం సాయిబాబా గుడిలో యాగం..
- జన గణన, కుల గణన అంశంపై అవగాహన సదస్సు...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 7( అక్షరంన్యూస్)

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో సిందూరాన్ని కోల్పోయిన ఆడపడుచుల కన్నీటి నుండి రాలిపడిన కెరటమే “ఆపరేషన్ సిందూర్” అని భారతీయ జనతా పార్టీ తమిళనాడు, కర్ణాటక సహ ఇన్‌చార్జ్, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని కామిశెట్టి ఫంక్షన్‌హాల్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కుల గణన, జనగణన అవగాహన సదస్సుకు పొంగులేటి సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత వైరా పట్టణంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేశ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నరేంద్ర మోడీతో పాటు, దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేస్తూ ఆపరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న సైనికులకు మనోధైర్యంతో పాటు, ఆశీస్సులు అందించాలని ప్రత్యేకంగా యాగం చేసి పూజలు నిర్వహించారు. అనంతరం వైరా అయ్యప్ప ఆలయంలో దేశ రక్షణ కోసం దీవెనలు అందించాలని కోరుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కామిశెట్టి ఫంక్షన్‌హాల్‌లో పార్టీ నూతన మండల అధ్యక్షుడు మనుబోలు వెంకట క్రిష్ణ అధ్యక్షతన జరిగిన జనగణన, కుల గణన అవగాహన సదస్సులో ప్రసంగించారు. దేశ పౌరుల జోలికొస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అనేలా ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు ఉన్నాయని, ముఖ్యంగా పహల్గాం దాడి జరిగిన వారంలోనే ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం నిర్వహించి, 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి దేశ సత్తా చాటారని మోడీ ప్రభుత్వంతో పాటు, భారత సైనికులను అభినందించారు. ముఖ్యంగా పహల్గాం దాడిలో హిందువులా ముస్లింలా అని గుర్తించి మరీ హత్యాకాండను కొనసాగించిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ చెంపపెట్టులాంటిదని, అవసరమైతే ఈ విషయంలో యుద్ధానికి కూడా వెనకాడే ప్రసక్తే లేదనేది మోడీ సంకల్పంగా అభివర్ణించారు. పాకిస్తాన్‌తో పాటు ఆదేశానికి సహకరిస్తున్న చైనా, శ్రీలంక దేశాలు కూడా బుద్ధిగా ఉండాలని, లేనిపక్షంలో తీవ్ర మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ జనగణన, కులగణనలాంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు, ఆపరేషన్ సిందూర్‌లాంటి ప్రతీకార కార్యక్రమాలకు కూడా భారత్ వెనుకాడబోదనే సంకేతాలు ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన ప్రధాని నరేంద్ర మోడీతో పాటు, భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ పౌరుల సంరక్షణ కోసం భారత రక్షణశాఖ చేస్తున్న కృషిని కొనియాడారు. మోడీని స్ఫూర్తిగా తీసుకొని బిజెపి శ్రేణులు ప్రణాళికాబద్ధంగా పార్టీ అభివృద్ధికి, దేశ సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత కామిశెట్టి కళ్యాణ మండపం వద్ద నరేంద్రమోడీ, భారత సైనికుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం దేశ రక్షణ కోసం.. సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పార్టీ శ్రేణులతో పొంగులేటి సుధాకర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. జిల్లా నుండి నూతనంగా నియమితులైన 10 మండలాల అధ్యక్షులను ఈ సందర్భంగా బిజెపి జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావులు శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మాంచారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, నున్నా రవి కుమార్, మందడపు సుబ్బారావు, అల్లిక అంజయ్య, దొడ్డా అరుణ, మణి, పమ్మి అనిత, వీరవెల్లి రాజేష్, నల్లగట్టు ప్రవీణ్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.





# వైద్య విద్యార్థులకు మహర్దశ..

- 35 ఎకరాలు ,166 కోట్లు తో భవనాల నిర్మాణం..
- కార్పొరేట్ తరహా హంగులతో కొత్త భవనాలు..
- నేడు మెడికల్ కళాశాలకు భవనాలకు శంకుస్థాపన..
- వేడుకలో పాల్గొననున్న అమాత్యులు. భట్టి. తుమ్మల.రాజనర్సింహ. పొంగులేటి.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైద్య విద్యకు మహర్దశ పట్టనుంది. ఖమ్మం మెడికల్ కళాశాలకు అత్యాధునిక హంగుల తో కార్పొరేట్ తరహాలో కొత్త భవనాలకు గురువారం అమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా భూమి పూజ మహెూత్సవం నిర్వహించనున్నారు. పాల్గొననున్న

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి . జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా నిర్వహించనున్న మెడికల్ కళాశాల ప్రస్తుతం చాలీచాలని భవనాలలో తరగతులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం మెడికల్ కళాశాలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. రఘునాథపాలెం మండలం బల్లేపల్లి శివారులో 35.03 ఎకరాలలో 166 కోట్ల వ్యయంతో మెడికల్ కళాశాల నూతన భవనాలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారు. ఈ నూతన శంకుస్థాపన వేడుకలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. మ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అనుసంధానంగా ఉన్న ఖమ్మం మెడికల్

కళాశాల మెడికల్ కళాశాల నిర్మాణం అద్భుతంగా అత్యాధునికంగా ఉండాలని మంత్రి తుమ్మల సంకల్పం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులతో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు చేశారు. కార్పొరేట్ వైద్య కళాశాలలను తలదన్నేలా నిర్మాణం చేపట్టేందుకు మంత్రి తుమ్మల కంకణం కట్టుకున్నారు. పనులు శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం ఏర్పాటు, ఇతర అవకాశాలకు అనుగుణంగా దీనిని అత్యాధునిక వసతులతో రూపకల్పన చేశారు.

### పేద విద్యార్థులకు వరం....

మెడికల్ విద్య శ్రీమంతులకు మాత్రమే అవకాశం ఉండేది. కానీ ఖమ్మంలో ప్రభుత్వం ఆసుపత్రికి అనుసంధానంగా ఉన్న వైద్య కళాశాల ప్రతిభ గల పేద విద్యార్థులకు వరంగా మారింది. అత్యాధునిక సౌకర్యాలతో అత్యుత్తమ అధ్యాపకులతో కార్పొరేట్ కు దీటుగా నిర్మించేలా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. అభివృద్ధి అనే మంత్రాన్ని మంత్రి పదవితో ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా అవిశ్రాంతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి మంత్రి తుమ్మల కృషి చేస్తున్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు,ఏజెన్సీ గిరిజనులకు వైద్య మరింత చేరువ చేసేలా చర్యలు

# శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం...










## వైరా లో ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7 వైరా (అక్షరంన్యూస్)

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో గల శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మందిరము నందు స్వామివారి ఆరాధన మహోత్సవం బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రుద్రాక్షలు నరసింహ చారి మాట్లాడుతూ...అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడు భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాన శాసనకర్త జాతి మత కుల భేద రహిత సంఘ సంస్కర్త విరాట్ స్వరాట్ సామ్రాట్ స్వరూపులైన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారు లోక కళ్యాణం కోసం వైశాఖ వైశాఖ శుద్ధ దశమి నాడు సచ్చిదానంద స్వరూపుడు పై చూపు నిలిపి తపోవజ్ఞానముతో జీవ సమాధి ప్రవేశం చేశారు. స్వామి వారు జీవ సమాధి తపోవనిష్ఠ పొంది నేటికీ 332 సంవత్సరాలు అవుతుంది. ఆ శుభదినం పురస్కరించుకొని ప్రతి సంవత్సరము ఆరాధనా మహోత్సవాలు జరుపుకొనుచున్నారని కానీ వైరా పట్టణంలో నియోజకవర్గ హెడ్ క్వార్టర్లు స్వామివారికి గుడికి స్థలం కావాలని ప్రభుత్వానికి విన్నవించారు.స్వామివారి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా అయ్యప్ప స్వామి ఆలయం దగ్గర గల చింతోజు నాగేశ్వరరావు ఇంటిదగ్గర స్వామివారి చిత్రపటము, ధ్వజమునకు పూజలు నిర్వహించి ద్విచక్ర వాహనాల ర్యాలీ తో ఊరేగింపుగా బయలుదేరి శాంతినగర్ , సత్రం బజార్, గాంధీ చౌక్ , కూరగాయల మార్కెట్ , బ్రాహ్మణపల్లి , రింగ్ రోడ్డు మార్గం ద్వారా స్వామి వారి మందిరమునకు చేరుకున్నారు. ఊరేగింపుగా తీసుకువచ్చినటువంటి స్వామివారి ధ్వజమును స్వామివారి మందిరం దగ్గర ప్రతిష్ట చేశారు. స్వామి వారి మందిరం దగ్గర ఏర్పాటు చేసిన మండపంలో స్వామివారి జీవ సమాధి వద్ద చింతోజు. నాగేశ్వరరావు దంపతులచే పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల తర్వాత స్వామివారి జీవ సమాధిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు మండల అధ్యక్షులు రుద్రాక్షల నరసింహ చారి దంపతులు తూమాటి వీర బ్రహ్మాచారి బండారు అనంత చారి తూమాటి శ్రీరాములు సజ్జనపు పర్వతాచారీ తాటికొండ నాగేశ్వరరావు శోభనాచారి రంగు శ్రీనివాసాచారి ఎలగందుల రమణాచారి దంతోజు వెంకటాచారి చిట్టోజు. నాగేశ్వరరావు దోనోజు సుబ్బారావు కృష్ణ మోదేపల్లి అప్పారావు అర్చకులు రంగు పాపాచార్యులు పూజలు నిర్వహించారు ఇంకా కూరగాయల వ్యాపారులు అలాగే మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అన్న ప్రసాదం స్వీకరించారు.

# ,వైరా లయన్స్ క్లబ్ 20వ అధ్యక్షునిగా వై బుచ్చి రామారావు..









ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7/ వైరా (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షుడిగా క్లబ్బు సీనియర్ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు 2025.26 సంవత్సరానికి గాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వైరా క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు.

వైరాలో శ్రీ సాయి మందిరంలో బుధవారం

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగు లో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ సమక్షంలో బుచ్చి రామారావు ఏకగ్రీవ ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. 2025.26. సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా వై బుచ్చి రామారావు ఉపాధ్యక్షులుగా రంగా సత్యనారాయణ రెండవ వైస్ ప్రెసిడెంట్ గా ఏపూరి రాజారావు సెక్రటరీగా చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారిగా గద్దె నీరజ జీఎస్టీ కోఆర్డినేటర్ గా కన్యధారి హనుమాయమ్మ జిఎంటి కోఆర్డినేటర్ గా కొల్లా రాంబాబు జిఈటి కోఆర్డినేటర్ గా షేక్ లాల్ అహ్మద్ క్లబ్ పిఆర్ఓ గా పులి కృష్ణార్జున రావు ఎన్నికైనట్లు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా 19 సంవత్సరాలు పూర్తి చేసుకుని 20 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో ఆయన హర్షం ప్రకటించారు. వైరా లయన్స్ క్లబ్ గొప్ప చరిత్ర కలిగిందని అందుకు పూర్వపు అధ్యక్షులు సహకారం క్లబ్బు సభ్యులు అంకితభావంగా పనిచేయడం వలన క్లబ్బుకు చాలా గర్వకారణం అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం క్లబ్బుకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా అంతర్జాతీయ స్థాయిలోనే అగ్రగామిగా నిలిచిందని కోట్లాది రూపాయలతో పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టి రెండు తెలుగు రాష్ట్రాల్లో మన్ననలు పొందిందని అన్నారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు మాదినేని సునీత గజ్జల కృష్ణమూర్తి డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి చింతనపు వెంకటయ్య చింతోజు నాగేశ్వరరావు క్లబ్ సభ్యులు కట్ల సురేష్ నల్లమోతు లక్ష్మీనారాయణ మాదినేని దుర్గాప్రసాద్ వీరారెడ్డి నంబూరి రామారావు కొమిరిశెట్టి శ్రీధర్ దాసు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల భారత త్రివిధ దళాలకు మాజీ ఎంపీ నామ అభినందనలు..

### 17వ లోక్ సభలో నే పీఓకే ను ఇండియన్ కాశ్మీర్ గా చేయాలని కేంద్రాన్ని కోరా .. మాజీ ఎంపీ నామ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)

న్యూఢిల్లీ/ఖమ్మం: పహల్గామ్ దాడి అనంతరం ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా దేశ భద్రత కోసం ప్రాణాలు తెగించి పోరాడుతున్న భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) ధైర్య సాహసాలను మనం ఎప్పటికీ మరవలేమని ఈ సందర్భంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవటం పట్ల భారత త్రివిధ దళాలుకు అభినందనలు తెల్పుతూ బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. బుధవారం తెల్లవారుజామున భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ద్వారా మళ్లీ ఒకసారి భారత పౌరులకు భద్రత కల్పించేందుకు సైన్యం ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ప్రపంచానికి చూపించిందని కొనియాడారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌ను అభినందిస్తూ భారత సైనికులకు నామ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపా రు. గత పదిహేడవ లోక్ సభలో చారితాత్మక ది జమ్మూ %డ% కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ సవరణ బిల్ లోక్ సభ లో ప్రవేశపెట్టినప్పుడు తమ నాయకుడు కేసీఆర్ సూచనలకు అనుగుణంగా నాడు బిఆర్ఎస్ లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా ఆ బిల్లుకు మద్దతు తెల్పడం తో పాటు పీఓకే ను ఇండియన్ కాశ్మీర్ గా చేయండని నాటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు.

## ఏసిపి మాతృమూర్తి భౌతిక కాయానికి నివాళులర్పించిన డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)

హనుమకొండ ఏసిపి బానోత్ నందిరామ్ మాతృమూర్తి బానోతు చిట్యాలి (90) అనారోగ్యంతో బుధవారం నాడు వారి స్వస్థలం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మరణించారు. వారి భౌతిక కాయాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి ఆత్మకు ప్రశాంతత చేకూరాలని, వారి కుమారులు భాను శ్రీను బానోత్ రాములు బానోతు లచ్చిరాం, బానోత్ నందిరాం ల కుటుంబాలను

ప రామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కన్నతల్లి లేని లోటు కుటుంబానికి ఎంతో తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని మల్లి బాబు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, బానోతు లచ్చిరాం, డేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, భూక్యా వీరన్న, ధరావత్ రవి, బానోత్ లక్ష్మ, బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం పై ముస్తాబాద్ మండల కేంద్రంలో సంబరాలు

**సైనికులకు అండగా నిలుద్దాం బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్**



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-07(అక్షరం న్యూస్)

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడి కి నిరసనగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం చేపట్టి,, భారత ప్రభుత్వం ఉగ్రవాద స్థావరాల పై చేసిన దాడి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం ముస్తాబాద్ మండల కేంద్రం లో ఆ పార్టీ మండల అధ్యక్షులు సొళ్ళ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణుల తో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు భారత జాతీయ జెండాలను పట్టుకొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా మట్టుబెట్టాలని కోరారు. ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేసిన దాడులపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ

భారత సుందర కాశ్మీరాన్ని సింధూర కాశ్మీరం గా మార్చి భరతమాత నుదిటన కుంకుమ దిద్దిన ఆపరేషన్ సిందుర్ కు యావత్ భారత్ మద్దతు తెలుపుతూ పాకిస్థాన్ ప్రపంచ పటం లో లేకుండా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ ను ద్వంసం చెయ్యాలని భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల తరపున దేశ ప్రధానిని ముక్త కంఠంతోకోరారు.. దేశ యుద్ధం కోసం రైళ్లలో తరలి వెళ్తున్న సైనికులకు సీట్లను ఇస్తు వారికి మనం ఉన్నామని ధైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరం దేశ పౌరులుగా బాధ్యత ఉందన్నారు సైనికుల బలమే దేశ ప్రజలను మనమందరం వారికీ అండగా ఉంటే మనకు విజయాలను అందిస్తున్నామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్,జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, కిసాన్ మోర్చ వరి వెంకటేష్ ఉపాధ్యక్షుడు ఎదునురీ గోపీ చిట్నేనీ శ్రీనివాసా రావు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు రాయం రాజు, కరెడ్ల రమేష్ రెడ్డి, మీసా శంకర్,గూడ బాల్ రెడ్డి, మహేష్, కార్తీక్ రెడ్డి , నర్ర ప్రశాంత్ రెడ్డి, పిట్ల రాజు, మద్ధికుంటా రమేష్, ఒరగంటి సత్యం, కదిరేతిరుపతి ఏబీవీపీ రాజేష్ తదితరులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు - అమ్మవారికి 108 కలశాలతో పూజలు





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-07(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత అయిన వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు ముస్తాబాద్ లోని పోతుగల్ రోడ్ లో గ ల శివాలయంలో

బుధవారం వాసవీ మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ముస్తాబాద్ పట్టణ మండల ఆర్య వైశ్యులు నిర్వహించారు. వాసవి మాత జయంతి సందర్భంగా 108 కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. వాసవి మాత ఉత్సవ విగ్రహానికి , పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణతో పాటు,ఆర్యవైశ్య మహిళలచే అష్టోత్తరనామాలు, కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు ముస్తాబాద్ పట్టణ మండల ఆర్యవైశ్య మహిళా సోదరీమణులు వాసవి మాతకు ఓడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడు కూర సంతోష్, సభ్యులు గందె రమేష్, చంద విజయ్ కుమార్, ఉప్పల చంద్రం, కూర నగేష్, పప్పుల శ్రీధర్, నార్ల కృష్ణమూర్తి, బండారి సత్తన్న,కూర బిక్షపతి , అంజన్న, రమేష్, గందే చంద్రం, నార్ల శ్రీనివాస్, మొరం శెట్టి బాలరాజు, అన్నమయ్య శ్రీను, పప్పుల శ్రీకాంత్, కొండాపూర్ శీను, కాలా భైరవ రాజు, పప్పుల శ్రీనివాస్, పడమటింటి శంకరయ్య,సోమరాజు, భూమేష్, సతీష్, అయితే నందం, మహిళా సంఘం సభ్యులు పద్మజ, మేఘ మాల, సుజాత, లలిత, దివ్య, అనురాధ, సంధ్య, రాణి, లావణ్య, మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థికి సన్మానం




జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 07 :

జనగామ జిల్లా మైనార్టీ స్కూల్ కు చెందినమహమ్మద్ ఫిరోజ్ పదవ తరగతి వార్షిక పరీక్షా ఫలితాలలో 564 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు, దీంతో పదవ తరగతి పాసైన మెరిట్ విద్యార్థులను జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష మెరిట్ సర్టిఫికెట్స్ లను అందజేసిచేసి ఘనంగా సన్మానించారు, అనంతరం విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు

# తలసేమియా చిన్నారులకు అండగా ఉందాం..

- గ్రామ, పట్టణాల్లో హెచ్‌బీఏ2 టెస్ట్‌లు..
- సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం.
- ముఖ్య అత్యిథిగా పాల్గొన్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, ఏసీపీ నర్సయ్య





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 7( అక్షరంన్యూస్)

తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు అండగా ఉంటాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదో అయిందని బాధపడొద్దని, ఎలాంటి సహకారం కావాలన్నా ప్రభుత్వం తరుపున అందిస్తాం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి అన్నారు. బుధవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని ఖమ్మంలోని ఐఎంఏ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ.. తాను చదువుకునే రోజుల్లో తలసేమియా గురించి అప్పుడప్పుడు వినేవాళ్లమని, ఇప్పుడు ఈ తలసేమియాతో బాధపడే చిన్నారులను చూస్తున్నామని ఎక్కువమంది బాధపడుతున్నారని బాధను వ్యక్తం చేశారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలతో పాటు గ్రామాలు, పట్టణాల్లో కూడా తలసేమియాతో బాధపడే వారు ఎంతమంది ఉన్నారని ప్రభుత్వం తరుపున సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారికి మందులు, ట్రీట్‌మెంట్ ఇస్తామని పేర్కొన్నారు. తాను 2018-19లో ఏడాది గల తలసేమియా పిల్లలను చూశానని పిల్లలు మంచిగా ఎదిగారని సంతోషంగా ఉందన్నారు. తలసేమియా పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురికావద్దని ఎటువంటి సహకారం కావాలన్నా తాను అందిస్తానని చెప్పారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారు తలసేమియా లేని వారిని వివాహం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇద్దరికి పాజిటివ్ ఉంటే పిల్లల్ని కనకుండా ఉండటమే మంచిదన్నారు. తలసేమియా పిల్లలు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఏమీ కాదనే విధంగా ప్రవర్తించాలన్నారు. తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించిన సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అనితను డీఎంహెచ్‌వో అభినందించారు. ఏఆర్ ఏసీపీ ఎన్.నర్సయ్య మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సేవ చేసే కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా చిన్నారులకు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. చిన్నారులకు దాతలు అందిస్తున్న సహకారం వారి గొప్ప మనుసును చాటుకుంటుందన్నారు. ఒలీవ్ క్రిప్టో సిస్టమ్స్ సీఈవో జి.భారవి మాట్లాడుతూ.. తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు తాను ఖమ్మం వచ్చినట్లు తెలిపారు. చిన్నారులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సంకల్ప సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతానని తెలిపారు. ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్‌లో ఎస్టీ కెటగిరిలో ఆల్ఇండియా 21వ ర్యాంక్ సాధించిన తలసేమియా చిన్నారి అర్జున్‌ను, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన చిన్నారులను ఘనంగా సత్కరించారు. సంస్థ బాధ్యురాలు ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తలసేమియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంటరమణ, వైద్యులు డి.నారాయణమూర్తి, జంగాల సునీల్ కుమార్, కొల్లి అనుదీప్, సాయిబార్గవ్, జాబిశెట్టి రేణుక, లక్ష్మీదీప, వికాస తరంగణి పోలా శ్రీనివాస్, పులిపాటి ప్రసాద్, సంస్థ బాధ్యులు పావని, కస్తూరి, పి.రవిచంద్ర, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరిటీ, పి.ప్రియా, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ.. రైతు సంఘ. రైతులు రాస్తారోకో ..

## రైతులకు ధాన్యం కొనుగోలులో సమస్యలు వివరిస్తున్న తహసిల్దార్ సురేష్ కుమార్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 7/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ : రైతులకు గన్ని సంచులు అందజేసి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో కుర్నవల్లి గ్రామానికి చెందిన దాదాపు వంద మంది రైతులు బుధవారం తల్లాడ రింగ్ సెంటర్ లో జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. రహదారికి ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డుపెట్టి రోడ్డుపై బైఠాయించారు. దాదాపు నెల రోజులుగా ఆరబెట్టిన ధాన్యం తేమశాతం వచ్చిన గన్ని సంచులు ఇవ్వకుండా ధాన్యం కొనుగోలు చేయడం లేదని దీంతో అకాల వర్షాలకు ఆరబెట్టిన ధాన్యం తడిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతులకు గన్ని సంచులు అందించి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రహదారులను దిగ్బందించడంతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామైంది. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. సమాచారం తెలుసుకున్న తల్లాడ ట్రైనింగ్ ఎస్సై వెంకటేష్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. రైతులను బలవంతంగా రాస్తారోకో విరమించేందుకు ప్రయత్నం చేశారు. దీంతో రైతులకు పోలీసులకు కొద్దిసేపు వాగ్వాదం జరిగి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తహసిల్దార్ సురేష్ కుమార్ వచ్చి లారీల సమస్య ఉందని అందువల్ల ధాన్యం కొను గోలు ఆలస్యం అవుతుందని వివరించారు. ఉన్నతాధికారులతో మాట్లాడానని తక్షణమే 20 వేల గన్ని సంచులు 4 లారీలు పంపిస్తామని, నాలుగు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో పాటు తడిసిన వడ్లను కూడా పరిశీలించి కొనుగోలు చేస్తామని చెప్పారు. రైతులు రాస్తారోకో విరమించగా పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. కాగా రైతులు రాస్తారోకో చేస్తున్న సమయంలో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. రైతుల వద్దకు ఓ మహిళ నడుచుకుంటూ వచ్చి కారులో పేషెంట్ ఉన్నాడని అర్జెంటుగా విజయవాడ హాస్పిటల్ కు తీసుకెళ్లాలని వేడుకోగా పేషెంట్ ఉన్న కారును పంపించి మానవత్వం చాటుకు న్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు శీలం సత్య నారాయణ రెడ్డి, మండల అధ్యక్షుడు కళ్యాణం కృష్ణయ్య,అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు గుర్తింపు కార్డులో నమోదు ప్రక్రియను పరిశీలించిన ఏడీఏ తుమ్మలపల్లి. కరుణ శ్రీ, ఏఓ మయన్ మంజు ఖాన్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 7/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం పరిధిలోని తాటిపూడి , గొల్లనపాడు గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు గుర్తింపు కార్డులో నమోదు ప్రక్రియను వ్యవసాయ సహాయ సంచాలకులు టి. కరుణ శ్రీ, మండల వ్యవసాయ అధికారి మయన్ మంజు ఖాన్ బుధవారం వారు పరిశీలించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆధార్ నమూనా గుర్తింపు కార్డుల నమోదు అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని రైతులందరూ రైతు గుర్తింపు కార్డు కొరకు ఏఈఓ ల వద్ద నమోదు చేయించుకోవాలని సూచించారు. వానకాలం పంట కాలం సమయం దగ్గర పడుతుందిఈ సందర్భంగా రైతులు పంట పొలంలో దుక్కులు దున్నుకోవాలని, అందువల్ల భూమి పొరల్లో ఉన్న పురుగు లాభాలు బయటకు వచ్చి వేసవి ఉష్ణోగ్రతలకు అవి నాశనం అవుతాయని అన్నారు. అందువల్ల పంటల నష్టం జరగకుండా ఉంటుందని తెలియజేశారు. పచ్చిరొట్ట పంటలైన జిలుగు జనుము పెసర మొదలైన వేసుకోవడం వల్ల భూమి యొక్క సాంద్రత పెరుగుతుంది. భూసార పరీక్షలు చేయించుకోవడం వలన పొలంలోని పోషక పదార్థాల స్థాయిని తెలుసుకోవచ్చని, దానికి అనుగుణంగా రైతులు ఎరువులు ఉపయోగించుకోవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో

రైతులు సంపసాల శ్రీనివాసరావు నల్లమోతు వెంకటేశ్వరరావు బట్ట పెద్ద భద్ర య్య జవ్వాజి నాగరాజు, కిలారు శ్రీనివాసరావు కిలారు ఇప్పటి రవికుమార్ అమర్నేని మాధవరావు తదితర రైతులు పాల్గొన్నారు.

## బాలీవుడ్ నటుడు అమీర్‌తో అల్లు అర్జున్ భేటీ



బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.

## రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర

### చిత్రం తీస్తామని వెల్లడించి మహా సిఎం

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠి రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాథ ఆధారంగా సినిమా తీయనున్నట్లు- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నట్లు- సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు.ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటు-లో ఉంది.

## నేను రోహిత్‌ను గౌరవిస్తాను..

- మా మధ్య విభేదాలు లేవు
- టీఆర్పీ పెంచుకోవడానికి పుకార్లు
- గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియాఏ2047 సమ్మిట్ "టీమ్ ఇండియా - ఆల్ ఫర్ వన్, వన్ ఫర్ ఆల్" అనే సెషన్‌ను ఎంతో ఆసక్తిగా సాగింది. ఇందులో మాజీ క్రికెటర్, ప్రస్తుత టీం ఇండియా మెయిన్ కోచ్ గౌతమ్ గంభీర్ పాల్గొన్నారు. ఈ సెషన్ గంభీర్ కోచ్‌గా ప్రయాణం, భవిష్యత్తు పట్ల అంచనాలు, టీంను నడిపించడంలో సవాల్‌లు అన్నింటిపై మాట్లాడారు. అద్భుతమైన ప్రారంభంతో కోచింగ్ పదవి చేపట్టిన గంభీర్ శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన పరాజయాలు గంభీర్‌పై విమర్శలకు కారణయ్యాయి. తర్వాత దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయం దిశగా భారత్‌ను నడిపించారు. కామెంటరీ బాక్స్‌లో కూర్చుని తనను ప్రశ్నించేవారు భారత క్రికెట్‌ను వారి కుటుంబ ఆస్తిగా భావిస్తారని అన్నారు. గాజు ఇంట్లో ఉంటూ ఇతరుల ఇళ్లపై రాళ్ళు విసిరే ముందు 10 సార్లు ఆలోచించాలని సూచించారు. మేఘా ప్రసాద్‌తో జరిగిన సంభాషణలో గంభీర్ గత ప్రయాణం గురించి, ఆటగాడి నుంచి కోచ్‌గా మారడంలో సవాళ్లు, ఒత్తిళ్ల నిర్వహణలో సమతుల్యత, నాయకత్వంపై ఫిలాసఫీ వివరించారు.

# ఆదర్శవంతంగా రఘునాథపాలెం మండలం తీర్చిదిద్దుతాం....









- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం..
- కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం..
- లాభసాటి పంటలు ఆయిల్ పామ్ సాగు చేసి రైతులు బాగుపడాలి..
- రఘునాథపాలెం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరంన్యూస్)

ఆదర్శవంతంగా రఘునాథ పాలెం మండలం తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండల కేంద్రంలో పర్యటించి 30 లక్షలతో చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం మౌళిక సదుపాయ, కాంపౌండ్ గోడ నిర్మాణ పనులకు, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు రెండు కోట్ల 33 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో రఘునాథపాలెం రైస్ మిల్ నుండి ఖమ్మం ఇల్లందు రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు ఒక కోటి 10 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రోడ్లపై నీరు రాకుండా చూసుకోవడం, రోడ్లపై ఆక్రమణలు జరగకుండా చూడాలని అన్నారు. ప్రజలు ఒప్పుకుంటే మెయిన్ రోడ్ విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, నాగపూర్ నుంచి అమరావతికు జాతీయ రహదారి వస్తుందని, భూములు కోల్పోయే రైతులకు ముందు 15 లక్షలు ఎకరానికి ఇస్తామని చెబితే, తాను కొట్లాడి 35 లక్షలు ఇప్పించానని మంత్రి అన్నారు. ఖమ్మం నగరానికి చుట్టు రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఎకరానికి 35 లక్షలు ఇచ్చిన దాఖలాలు లేవని, కేంద్ర ప్రభుత్వంతో తాను కొట్లాడి ఇప్పించానని, ఇదే జాతీయ రహదారికి ఆంధ్రప్రదేశ్ లో భూసేకరణ పరిహారం క్రింద 13 లక్షలు మాత్రమే వచ్చాయని తెలిపారు. రఘునాథపాలెం లోనే 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, వైద్య కళాశాల నిర్మిస్తున్నామని అన్నారు.ృతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.రఘునాథ పాలెంలో స్టేడియం, ప్రపంచంలో 130 దేశాలలో విద్యాసంస్థలు నడిపే స్వామి నారాయణ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా గిరిజనులకు ఉచితంగా విద్య అందుతుందని అన్నారు.కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం అవుతుందని అన్నారు. మండలంలోని 36 చెరువులకు సమృద్ధిగా జూలై వరకు నీరు విడుదల అవుతుందని, అవసరమైన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని అన్నారు.నీటి సమస్య ఇకపై ఉండదని రైతులు లాభసాటి పంటల ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటలు సాగు ద్వారా ఆదాయం లభిస్తుందని, ప్రతి ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ కల్పించి డ్రిప్ సౌకర్యం మొక్కలు అందిస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, పేదలకు సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బుగ్గ వాగు దగ్గర కాలువ పనులు ఆలస్యం అవుతున్నాయని లిఫ్ట్ పనులు చేపట్టామని, త్వరలో కాలువ పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. వర్షాలు ఉన్నప్పుడు గ్రావిటీ ద్వారా, లేని పక్షంలో లిఫ్ట్ ద్వారా ప్రజలకు తప్పనిసరిగా నీరు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను వినియోగించుకుంటూ సమాజంలో మనం నిలబడాలని, ప్రతిదానికి ప్రభుత్వం సహాయం చేయాలంటే కుదరదని, మనం కట్టే పన్నులు మాత్రమే మనకు వస్తున్నాయని మంత్రి తెలిపారు.అనంతరం మత్స్యకార మహిళా సహకార సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసారు.అంతకుముందు మంత్రి, వైద్య కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి శంకుస్థాపన పనుల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాలాపేట-బల్లెపల్లి వద్ద జరుగుతున్న కాల్వ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లే ఆఫ్స్‌కు ముంబయి కష్టమేనా?



ఐపీఎల్?లో వరుస విజయాలతో జోరుమీదున్న ముంబయి ఇండియన్స్?కు బ్రేక్ పడింది. మంగళవారం వాంఖడే వేదికగా గుజరాత్?తో జరిగిన మ్యాచ్?లో ముంబయి ఓడిపోయింది. ఉత్కంఠ బరిత మ్యాచ్?లో గుజరాత్ డక్? వర్త్ లూయిస్ ప్రకారం 3 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్?లోకి దూసుకెళ్లగా, ముంబయి నాలుగో స్థానానికి పడిపోయి ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఈ సీజన్?ను పేలవంగా ఆరంభించిన ఉన్నట్లుండి ఫామ్‌ను అందుకుని, వరుసగా ఆరు విజయాలతో ప్రత్యర్థులకు దడ పుట్టించింది. అదే ఊపులో గుజరాత్?పైనా నెగ్గి, ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలని భావించింది. కానీ సొంతగడ్డపై ముంబయికి షాక్ తగిలింది. దీంతో ముంబయి ఖాతాలో 12 మ్యాచ్?ల్లో 7 విజయాలతో 14 పాయింట్లు ఉన్నాయి. ప్రస్తుతం పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. దీంతో సమీకణాలు మారిపోయాయి. అధికారికంగా ఏ జట్టు కూడా క్వాలిఫై అవ్వలేదు. ముంబయి ఇండియన్స్ ఐపీఎల్- 18లో మరో రెండు లీగ్ మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. మే 11న పంజాబ్ కింగ్స్, మే 15న దిల్లీ క్యాపిటల్స్?తో తలపడనుంది. ఇందులో దిల్లీతో మ్యాచ్? సొంత వేదిక వాంఖడేలో ఆడడనుండడం కలిసొచ్చే అంశం. ఈ రెండు మ్యాచ్?ల్లోనూ విజయం సాధిస్తే ముంబయి ఖాతాలో 18 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ఈజీగా ప్లే ఆఫ్స్?కు వెళ్లిపోవచ్చు.పంజాబ్, దిల్లీ కుడా ప్లే ఆఫ్స్? రేసులో ఉన్నందున మ్యాచ్?లు అంత ఈజీగా ఉండకపోవచ్చు. వాళ్లు కూడా విజయం కోసం బలమైన జట్టుతోనే దిగుతారు. అయితే ఈ రెండింట్లో ఒక మ్యాచ్?లో ఓడినా ముంబయికి ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉంటాయి. అదే రెండు మ్యాచ్?ల్లోనూ ఓడితే కాస్త కష్టమవుతుంది. కానీ, అసాధ్యమేమీ కాదు. మెరుగైన రన్?రైట్ ఉన్న కారణంగా ముంబయి 14 పాయింట్లతోనూ క్వాలిఫై అయ్యే ఛాన్స్ ఉంటుంది. కానీ ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. మరోవైపు, ఓ జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకోలేదు. గుజరాత్ (16 పాయింట్లు) మెరుగైన రన్?రేట్ వల్ల టాప్?లో ఉండగా, ఆర్సీబీ (16), పంజాబ్ (15) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లన్నింటికి ఇంకా మూడు మ్యాచ్?లు మిగిలి ఉండడం కలిసొచ్చే అంశం.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609